


Truth of News RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 230 | బుధవారం 11 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- తొలిరోజు గవర్నరు ప్రసంగం
- అనంతరం బిఎసి సమావేశం
- నేడు సభకు వైసీపీ హాజరు!

అమరావతి -సూర్య వాస్తవం



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. సమావేశాల తొలిరోజైన బుధవారం ఉదయం 10 గంటలకు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించను న్నారు. అనంతరం శాసనసభ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బిఎసి) సమావేశం నిర్వహించి సభను ఎన్ని రోజులపాటు నిర్వహించాలనే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. బడ్జెట్ సమావేశాలు 20 రోజులపాటు నిర్వహించే అవకాశం ఉందని సమాచారం. తొలిరోజు గవర్నరు ప్రసంగానికి హాజరవ్వాలని వైసిపి నిర్ణయించింది. వైసిపి శాసనసభ పక్ష సమావేశం గురువారం నిర్వహించి, శాసనసభకు హాజరు కావాలా? వద్దా? అనే అంశంపై ఒక నిర్ణయం తీసుకోవాలని ఆ పార్టీ భావిస్తోంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఈ నెల 14న సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈసారి బడ్జెట్ సమావేశాల్లో టిటిడి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం అంశం ప్రధానంగా చర్చకు రానుంది. ఈ కేసు విచారణ చేపట్టిన సిట్ నివేదికను ప్రభుత్వం సభ ముందుంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న పి4,

- మిగతా 2లో..



## అత్యవసర విచారణకు
# సుప్రీం అంగీకారం

- అస్సాం సీఎం వీడియోపై సీపీఎం పిటిషన్

న్యూఢిల్లీ -సూర్య వాస్తవం

మతతత్వాన్ని రెచ్చగొట్టేలా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వాస్ శర్మ చేసిన ప్రసంగాలు, అలాగే ఇటీవల తొలగించబడిన సోషల్ మీడియా పోస్టుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ సిపిఎం దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ జరిపేందుకు సుప్రీం కోర్టు మంగళవారం అంగీకరించింది. ముస్లింలుగా కనిపిస్తున్న ఇద్దరు వ్యక్తుల యానిమేటెడ్ చిత్రాలకు ఆయన తుపాకి గురి పెడుతున్నట్లు వున్న ఆ పోస్టులో పక్కనే 'పాయింట్ బ్లాంక్ షాట్', 'నో మెర్సీ' వంటి పదాలు కూడా వున్నాయి. సత్వరమే విచారణ జరపాలని న్యాయవాది నిజామ్ పాషా మౌఖికంగా ప్రస్తావించిన వెంటనే చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అంగీకరించారు. ముఖ్యమంత్రి శర్మ వరుసగా విద్వేష ప్రసంగాలు చేశారని ఆ పిటిషన్ పేర్కొంది.
రాజ్యాంగబద్ధమైన అయిన ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతూ ఆయన ఇటువంటి ప్రసంగాలు

- మిగతా 2లో..

# సమస్యలు పరిష్కరించండి

- ఏడుగురు కేంద్రమంత్రులకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
- అమిత్‌షాతో భేటీలో లడ్డూ వివాదం ప్రస్తావన
- ఆల్మట్టి ఎత్తు పెంపు చర్యలపై అభ్యంతరం

న్యూఢిల్లీ -సూర్య వాస్తవం



రాష్ట్రానికి సంబంధించిన వివిధ సమస్యలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాటిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం సిఎం కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, కుమార స్వామి, సిఆర్ పాటిల్, అశ్వినీ వైష్ణవ్, శివరాజ్ సింగ్ చౌహన్, మనోహర్ లాల్ ఖట్టర్ తదితర మంత్రులతో విడివిడిగా సమావేశమైనారు. అమిత్‌షాతో జరిపిన భేటీలో టిటిడి లడ్డూ వివాదం, కల్తీ నెయ్యి వంటి అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. నిర్మలా సీతారామన్‌ను కేంద్ర రివైజ్డ్ బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులు పెంచాలని , రాష్ట్రానికి ఇవ్వాల్సిన పెండింగ్ నిధులు విడుదల చేయాలని కోరినట్లు తెలిసింది. కుమార స్వామితో జరిగిన భేటీలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్ కంపెనీ పనుల అంశం ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. జలశక్తి శాఖమంత్రి సిఆర్ పాటిల్‌తో జరిపిన భేటీలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి స్టాప్ వర్క్ ఆర్డర్ శాశ్వతంగా ఎతివేసేలా నిరయం తీసుకోవాలని

- మిగతా 2లో..



## గిరిజన రెవెన్యూ గ్రామాలను
# ప్రచురణ చేయడం లేదు

- హైకోర్టులో పిల్

అమరావతి -సూర్య వాస్తవం

రాష్ట్రంలోని 878 రెవెన్యూ గ్రామాల జాబితాను గిరిజన సంక్షేమశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పెట్టేలా ఉత్తర్వులివ్వాలంటూ హైకోర్టులో పిల్ దాఖలైంది. గిరిజన ఏరియాల్లోని 595 గ్రామ పంచాయతీల్లో

- మిగతా 2లో..



# నేడే పోలింగ్

- 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలో సర్వం సిద్ధం
- 2,983 స్థానాల్లో 12,652 మంది పోటీ
- 100 శాతం పోలింగ్ స్లిప్పులు పంచాం-ఎస్ఈసీ
- పోలింగ్ కేంద్రాల వద్ద ఆంక్షలు
- విద్యాసంస్థలకు సెలవు..
  ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు

హైదరాబాద్ - సూర్య వాస్తవం

రాష్ట్ర వ్యాప్తంగా 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాల్టీల్లోని 2,983 వార్డులకు బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతోంది. సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ పోలింగ్‌లో ఆ సమయానికి క్యూలైన్లలో

- మిగతా 2లో..

# 2029లోనే అసెంబ్లీ ఎన్నికలు

- పార్లమెంటుకు, అసెంబ్లీకి ఒకేసారి ఎలక్షన్లు
- కేంద్రం నిధులిచ్చినా ఇవ్వకపోయినా అభివృద్ధి ఆగదు
- జైలుకెళ్తే సీఎం కావొచ్చని కేటీఆర్, హరీశ్, కవిత ఆశపడుతున్నారు
- రంజిత్‌రెడ్డికి మంత్రి పదవినిస్తానని నేనెక్కడా చెప్పలేదు
- పాత్రికేయులతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ - సూర్య వాస్తవం

'నేను చెబుతున్నా.. రాసి పెట్టుకోండి... మన రాష్ట్ర అసెంబ్లీకి నిర్దిష్ట కాలపరిమితి ప్రకారం 2028 డిసెంబరు లో ఎన్నికలు రావాలి.. కానీ అప్పుడు కాకుండా 2029లో శాసనసభకు ఎన్నికలు జరుగుతాయి...' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్లమెంటుకు, దేశంలోని వివిధ రాష్ట్రాల అసెంబ్లీలకు కలిపి ఒకేసారి (జమిలీ) ఎన్నికలు నిర్వహించాలని ప్రధాని మోడీ భావిస్తుండటమే దీనికి కారణమని ఆయన తెలిపారు. ఆ ప్రకారంగా 2029 లో

- మిగతా 2లో..



## కూటమి ప్రభుత్వానికి
# ప్రచారం తప్ప పనిలేదు

- ఎక్స్ వేదికగా వైసీపీ అధ్యక్షులు జగన్ ప్రకటన
- పన్నుల ఆదాయంలో రాష్ట్రం 22వ స్థానం
- వైసీపీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి

అమరావతి - సూర్య వాస్తవం

కూటమి ప్రభుత్వం ప్రచారంలో తప్ప పనిలో కనిపించడం లేదని, పన్నుల ఆదాయంలో రాష్ట్రం 22వ స్థానంలో ఉందని వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. ఎక్స్ వేదికగా మంగళవారం ఆయన వివరాలు వెల్లడించారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటోందని, దీనికి ప్రభుత్వ ఆదాయాలే సాక్ష్యంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం మాత్రం కల్పిత జిఎస్‌డిపి గణాంకాలతో ప్రజలను మభ్యపెట్టి వేగంగా అభివృద్ధి చెందుతున్నామని భావన కలిగిస్తోందన్నారు. 2024-25 రాష్ట్ర ఆర్థిక వృద్ధి 11.75 శాతం ఉందని, జాతీయ వృద్ధిరేటు 9.8 శాతమేనని తెలిపారు. 2025-26లో రాష్ట్ర వృద్ధి 10.75 శాతంగా ఉందని, జాతీయ వృద్ధి 8.0 శాతంగా ఉందని ప్రభుత్వం ప్రకటించిందని, వృద్ధిరేటులో మూడోస్థానంలో

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

పిపిపి విధానంలో వైద్య కళాశాలల నిర్మాణం, రాజధాని నిర్మాణానికి రెండవ విడత భూ సమీకరణ, రాజధాని నిర్మాణం, పేదలకు గృహ నిర్మాణం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, క్వాంటం వ్యాలీ, విశాఖ డేటా సెంటర్ తదితర అంశాలపై సభలో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.

**సకాలంలో సమాధానాలివ్వాలి**

అసెంబ్లీ సమావేశాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సకాలంలో సమాధానాలు పంపాలని వివిధ శాఖల కార్యదర్శులకు శాసన సభాపతి సిహెచ్ అయ్యన్నపాత్రుడు సూచించారు. శాసనసభ కమిటీ హాలులో అన్ని శాఖల కార్యదర్శులతో ఆయన మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమావేశాలు ఈ నెల 11న ప్రారంభమై మార్చి 12 వరకూ జరిగే అవకాశం ఉందని తెలిపారు. కొన్ని సందర్భాల్లో నెలరోజులైనా సమాధానాలు రావడం లేదని, ఇకపై సకాలంలో సమాధానాలు పంపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల నుంచి నేషనల్ ఇ-విధాన్ కింద డిజిటల్ విధానంలో సభ నిర్వహణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను ఈ బడ్జెట్ సమావేశాల అనంతరం మొదలుపెట్టి వచ్చే వర్షాకాల సమావేశాల నుంచి అమలు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు, జీరో అవర్‌లో సభ్యులడిగే ప్రశ్నలను నమోదు చేసుకుని వాటికి సకాలంలో సమాధానాలు పంపేలా ప్రతి శాఖ నుంచి ఒక నోడల్ అధికారిని నియమించామన్నారు. మరోవైపు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను పోలీసుశాఖ చేపట్టింది. సభకు చేరుకునే మార్గాల్లో ట్రాఫిక్ సమస్య లేకుండా అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టనున్నారు. సచివాలయం చుట్టూ ఖాళీ ప్రదేశాలు ఉన్నందున పోలీసు పహారాను ఏర్పాటు చేయనున్నారు. శాసనసభ సమావేశాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై సభాపతి అయ్యన్నపాత్రుడు.. డిజిపి, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో సమావేశాన్ని నిర్వహించి తగిన సూచనలు చేశారు.

# సమస్యలు పరిష్కరించండి

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్-ఒడిశా మధ్య వంశధార నీటి వివాదాన్ని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వంశధార నీటి వివాద ట్రిబ్యునల్ (విడబ్ల్యుడిటి) తుది నివేదిక గెజెట్‌లో ప్రచురించాలని కోరారు. వంశధారపై నిర్మించ తలపెట్టిన నేరడి బ్యారేజ్ నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని విజ్ఞప్తి చేశారు. గోదావరి నీటి వివాదాల ట్రిబ్యునల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. ఎగువ కృష్ణాపై ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన చర్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రైల్వేశాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ లో బెంగళూరు-చెన్నై హై స్పీడ్ రైల్ కారిడారును తిరుపతిని కనెక్ట్ చేసేలా చూడాలని కోరారు. దక్షిణ కోస్తా రైల్వేజోన్ కార్యకలాపాలు ఏప్రిల్ ఒకటి నుంచి ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిలో గ్రీన్‌ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్‌పూర్-చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమ సహా గిరిజన ప్రాంతాలను కనెక్టు చేసేలా వివిధ కొత్త రైల్వేమార్గాల ప్రతిపాదనల్ని ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ-విజయవాడ మధ్య హైస్పీడ్, విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి-చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్- శ్రీశైలం-మార్కాపురం కొత్త రైల్వే లైన్‌తో శ్రీశైల పుణ్యక్షేత్రానికి కనెక్టివిటీని పెంచాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి మీదుగా విజయవాడ-బెంగళూరు మధ్య వందేభారత్ సర్వీసును నడపాలని కోరారు. శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ అయిన చంద్రబాబు రాష్ట్రంలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. మనోహర్ లాల్ ఖట్టర్‌తో భేటీ చంద్రబాబు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను కేంద్ర మంత్రికి వివరించారు.

## అత్యవసర విచారణకు
# సుప్రీం అంగీకారం

(మొదటిపేజీ తరువాయి)

చేశారని సిపిఎం తన పిటిషన్‌లో పేర్కొంది. అస్సాంలో నివసిస్తున్న ముస్లింలను లక్ష్యంగా చేసుకుని, వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ, వారిపై బహిరంగ హింసకు పాల్పడుతూ, ఘర్షణలు రెచ్చగొట్టే వాతావరణాన్ని సృష్టిస్తున్నారని పిటిషన్ పేర్కొంది. ఆయన బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పలుసందర్భాల్లో పలు బహిరంగ ప్రసంగాలు చేశారు, స్టేట్‌మెంట్‌లు ఇచ్చారు. ఇవన్నీ ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా వేదికలపై బాగా వ్యాప్తిచెందాయి. ఈ స్టేట్‌మెంట్‌లు విద్వేషాన్ని కలిగించేలా, మైనారిటీలను కించపరిచేలా వున్నాయి. తప్పుడు, స్టీరియోటైప్ ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయి. సామాజిక, ఆర్థిక బహిష్కరణలను రెచ్చగొడుతున్నాయి. వారిని వెలివేసే, హింసకు పాల్పడేలా ప్రోత్సహిస్తున్నాయని పిటిషన్ పేర్కొంది. ఫిబ్రవరి 7వ తేదీన వచ్చిన వీడియో రూపంలోని ఈ సోషల్ మీడియా పోస్టు బిజెపి అఫీషియల్ హ్యాండిల్ నుండి వచ్చింది. తీవ్రమైన వ్యతిరేకతలు వ్యక్తం కావడంతో వెంటనే ఆ వీడియోను తొలగించారు. అయితే అప్పటికే బాగా వైరల్ అయింది.

## గిరిజన రెవెన్యూ గ్రామాలను
# ప్రచురణ చేయడం లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఆ రెవెన్యూ గ్రామాలున్నాయని, వాటిని అధికారికంగా ప్రభుత్వం ప్రచురణ చేయడం లేదంటూ ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు టి వెంకట శివరావ్ పిల్ దాఖలు చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ ఇప్పటికే ఈ 878 రెవెన్యూ గ్రామాల లిస్ట్ సిద్ధం చేశారన్నారు. ఇందులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, గిరిజన సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి, గిరిజన సంక్షేమశాఖ కమిషనర్‌ను చేశారు. పెసా, అటవీ హక్కుల సంరక్షణ చట్టాల అమలు సరిగ్గా లేదని, ప్రభుత్వ చర్య రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించాలని పిల్‌లో పేర్కొన్నారు.

# 2029లోనే అసెంబ్లీ ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంటు ఎన్నికలతో కలిపి తెలంగాణ అసెంబ్లీకి ఎలక్షన్లను నిర్వహిస్తారని వివరించారు. సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్ అనంతరం సీఎం... పాత్రికేయులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పార్లమెంటు నుంచి పంచాయతీ ఎన్నికల దాకా అనేక విషయాలపై ముఖ్యమంత్రి తన అభిప్రాయాలను విస్పష్టంగా ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై తనదైన శైలిలో పలుమార్లు సీఎం సైటైర్లు విసిరారు.

2029 నాటికి జనగణనలో కులగణన, పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన, వాటి సంఖ్య పెంపు, మహిళా రిజర్వేషన్ల అమలు అనేవి బీజేపీ వ్యూహాలుగా ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. అయితే జనాభా ప్రాతిపదికన ఎంపీ సీట్లను పెంచుతామనటం సరికాదన్నారు. దీనివల్ల కుటుంబ నియంత్రణను పక్కాగా అమలు చేసి, క్రమశిక్షణను నిరూపించుకున్న దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. యూపీ, బీహార్‌లాంటి ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెరుగుతాయి.. కేరళ, తమిళనాడు, కర్నాటక, తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయని తెలిపారు. అందువల్ల వాటి సంఖ్యను పెంచితే.. ఇప్పుడున్న ప్రకారంగా రాష్ట్రాల్లోని సీట్ల మధ్యనున్న గ్యాప్‌ను కొనసాగించాలని, అందుకనుగుణంగా సర్దుబాట్లు చేయాలని సూచించారు. అలా చేయకపోతే పార్లమెంటులో బలం కోసం దక్షిణాది రాష్ట్రాలపై ఆధార పడాల్సిన అవసరమే కేంద్రానికి ఉండబోదని హెచ్చరిం చారు. ఇదే జరిగితే నిధులు, గ్రాంట్లు, సహాయాల విషయం లో ఆయా రాష్ట్రాలను కేంద్రం పట్టించుకోబోదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆర్థికాంశాల్లో దక్షిణాదిపట్ల మోడీ సర్కార్ తీవ్ర వివక్షను చూపుతోందని విమర్శించారు. అయితే కేంద్రం నిధులిచ్చినా, ఇవ్వకపోయినా తెలంగాణలో మాత్రం అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక వ్యక్తిగా మారిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకరరావు 20 నెలలపాటు విదేశాల్లో దాక్కున్నారని సీఎం ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. ఆయన్ను స్వదేశానికి రప్పించే విషయంలో కేంద్రం తమకు సహకరించలేదన్నారు. చివరకు సుప్రీంకోర్టు జోక్యంతో ఆయన్ను ఇండియాకు రప్పించగలిగామని తెలిపారు. ఆ తర్వాతే కేసు విచారణ వేగం పుంజుకుందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి 'దమ్ముంటే మమ్మల్ని జైలుకు పంపు...' అంటూ మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సవాల్ విసురుతున్న విషయాన్ని పాత్రికేయులు ప్రస్తావించగా.. 'జైలుక పోతే సీఎం అవుతామనే ఒక భావన సర్వత్రా వ్యాపించింది. జైలుకు పోయిన జగన్, చంద్రబాబుతోపాటు నేను (రేవంత్‌రెడ్డి) కూడా సీఎం అయ్యాను. అందుకే ఇప్పుడు వాళ్లు (కేటీఆర్, హరీశ్‌రావు) కూడా జైలుకు పోవటానికి తహతహలాడుతున్నారు..'అని ఎద్దేవాచేశారు. అయితే వారిద్దరికంటే ముందుగా కవిత జైలుకు పోయింది కాబట్టి,తానే సీఎం కావాలని ఆమె కోరుకుంటున్నారని చమత్కరించారు. ఎవరైనా ఎప్పుడైనా ఇంటిబిడ్డను మంచిగా చూసుకుంటే ఎలాంటి సమస్యలూ రాబోవని వ్యాఖ్యానించారు. అధికారం ఉన్ననాళ్లూ వారందరూ (కేసీఆర్, కేటీఆర్, హరీశ్, కవిత, సంతోశ్) కలిసికట్టుగా ఉన్నారు, పవర్ పోయిన తర్వాత కొట్టుకుంటున్నారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. వివిధ రాష్ట్రాల్లోని రాజకీయ నేతల కుటుంబ సభ్యుల మధ్యనున్న విబేధాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డికి మంత్రి పదవిని స్తానంటూ తానెక్కడా చెప్పలేదని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి ఒక ప్రధాన పత్రికలో అవాస్తవాలు రాయటం శోచనీయమని అన్నారు. ఎవరి వ్యక్తిగత జీవితాల్లోకి తొంగి చూడొద్దని, తద్వారా కుటుంబాల్లో చిచ్చు పెట్టొద్దని మీడియాకు హితవు పలికారు. 2026 జనవరి ఒకటి నుంచి 2027 మార్చి 31 వరకు దేశంలోని ఏ హద్దులూ (రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు వగైరా) మార్చటానికి వీల్లేదంటూ కేంద్రం ఆదేశాలు జారీ చేసిందని రేవంత్‌రెడ్డి వివరించారు. అందువల్ల ఇప్పటికిప్పుడు జిల్లాల పునర్విభజన ప్రసక్తే ఉండబోదని స్పష్టం చేశారు. ఒక పార్టీనేతగా, ముఖ్యమంత్రిగా ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అన్ని స్థానాల్లోనూ గెలవాలని కోరుకుంటానని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తన ప్రసంగాల్లోని భాషకు సంబంధించి.. 'కొంతమందికి కొన్ని టెంపర్‌మెంట్స్ ఉంటాయి.. సిచ్యువేషన్‌ను బట్టి అవి మారుతుంటాయి..' అని చెప్పారు. అయినా ఇటీవల కాలంలో తాను పరిస్థితులన్నింటినీ బ్యాలెన్స్ చేసుకుని ముందుకు పోతున్నానని వివరించారు. గతంలో కేసీఆర్ పాత్రికేయులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇస్తామంటూ చెప్పి మోసం చేశారని సీఎం విమర్శించారు.

# నేడే పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నవారందరికీ ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశం కల్పిస్తారు. జరగనున్న పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసినట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. 'కార్పొరేషన్లలో 414 వార్డులకు 2,225 మంది పోటీలో ఉన్నారు. 2 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మున్సిపాల్టీల్లో 2,582 స్థానాలకు 10,719 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, 12 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. ఒక వార్డులో ఎన్నిక వాయిదా పడింది. ఎన్నికల కోసం 8,188 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామనీ, 52,17,413 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపింది. ఓటర్లలో 25,49,750 మంది పురుషులు, 26,67,025 మంది మహిళలు, 638 మంది ఇతరులు ఉన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. 8,191 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తున్నారు. 1,379 మంది రిటర్నింగ్ అధికారులు, 41,773 మంది పోలింగ్ సిబ్బందిని ఈ ఎన్నికల నిర్వహణ కోసం నియమించారు. మంగళవారం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల నుంచి ఎన్నికల సామాగ్రి తీసుకుని సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఫిబ్రవరి 16న వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం అదే రోజు మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికలు నిర్వహిస్తారు. ఏదైనా కారణం చేత ఎన్నిక వీలు కాకుంటే మరుసటి రోజు ఫిబ్రవరి 17న నిర్వహిస్తామని ఎన్నికల సంఘం తెలిపింది. ఓటర్లు ఓటరు గుర్తింపు కార్డుతో పాటు ఆధార్, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ సహా ఎన్నికల సంఘం గుర్తించిన 18 రకాల ఐడీ కార్డులను ఉపయోగించి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. పోలింగ్ జరిగే స్టేషన్ల పరిధిలో బీఎన్ఎస్ 163 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లందరూ స్వేచ్ఛగా, స్వచ్ఛందంగా ఓటేయ్యండి" అని ఎన్నికల సంఘం విజ్ఞప్తి చేసింది. ఫిర్యాదుల కోసం 92400 212456 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు. ఓటు ఆవశ్యకతను తెలిపే వీడియో, ఆడియో సందేశాలను ఎన్నికల సంఘం మంగళవారం విడుదల చేసింది.

**'పెయిడ్ హాలిడే'**

ఎన్నికలు జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీల పరిధిలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజును 'పెయిడ్ హాలిడే' (వేతనంతో కూడిన సెలవు)గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం కార్మిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఫ్యాక్టరీలు, దుకాణాలు, వాణిజ్య సంస్థలు, పారిశ్రామిక వాడల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులందరికీ సెలవు వర్తిస్తుందని తెలిపింది. తెలంగాణ ఫ్యాక్టరీస్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ (1974), తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ (1988) ప్రకారం ప్రభుత్వం పెయిడ్ హాలీడేను ప్రకటించినట్టు వివరించింది. పోలింగ్ సజావుగా సాగేందుకు ఉద్యోగులకు సెలవు అమలయ్యేలా చూడాలని లేబర్ కమిషనర్, ఫ్యాక్టరీల డైరెక్టర్, అన్ని జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. పోలింగ్ రోజున ఆయా మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల పరిధిలో ఉన్న స్కూళ్లకు సెలవు ప్రకటించాలని ఎన్నికల కమిషన్ జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఆ క్రమంలో పోలింగ్ జరగనున్న ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు స్పెషల్ క్యాజ్‌వల్ లీవ్ మంజూరు చేసింది.

## కూటమి ప్రభుత్వానికి
# ప్రచారం తప్ప పనిలేదు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నట్లు చూపిస్తున్నారని తెలిపారు. ఇవి ముఖ్యమంత్రి కార్యాలయంలో తయారుచేసిన గణాంకాలని, స్వతంత్ర సంస్థలు తయారు చేసినవి కావని పేర్కొన్నారు. ఈ గణాంకాలు నిజమైతే ప్రభుత్వ ఆదాయాల్లోనూ అదేస్థాయి వృద్ధి కనిపించాలని,కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలి తొమ్మిది నెలల సిఎజి గణాంకాలు చూస్తే వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని తెలిపారు. ఆశ్చర్యకరంగా రెండేళ్లకాలంలో ప్రస్తుతం పన్ను ఆదాయాలు 1.97 శాతమే ఉన్నాయని వివరించారు. 11.09 శాతం జిఎస్‌డిపి వృద్ధి చూపిస్తున్న రాష్ట్రం పన్ను ఆదాయాల్లో 1.97 శాతం చూపించడం ఆర్థిక నిపుణులకే ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి తొమ్మిది నెలలకు సంబంధించి 23 రాష్ట్రాల పన్నుల ఆదాయాలను సిఎజి అప్‌లోడ్ చేసిందని, పన్నుల వృద్ధిపరంగా ఇతర రాష్ట్రాలతో పోలిస్తే 22వ స్థానంలో ఉందని తెలిపారు. కేంద్రప్రభుత్వ స్థూల పన్నుల ఆదాయం 9.64 శాతం పెరిగితే రాష్ట్రంలో 1.97 శాతమే పెరిగిందని వివరించారు. ఇలాంటి తప్పుడు లెక్కలతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అప్పులు, అవినీతి, రాజకీయ కక్షసాధింపు చర్యలు, తప్పుడు ప్రచారం వంటి విషయాల్లో మొదటిస్థానం సాధించిందని విమర్శించారు.

**ఆలయాల్లో వరుస ఘటనలు : వెలంపల్లి**

ఆలయాల్లో వరుస ఘటనలు చోటుచేసుకోవడం ప్రభుత్వ వైఫల్యమని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. వరుస అపచారాలు జరుగుతున్నా డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ నోరుమెదపడం లేదని విమర్శించారు. శ్రీశైలంలో శివస్వాములపై లాఠీఛార్జి అమానుషమని, ఎఎస్‌పిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నైతిక బాధ్యతగా హోంమంత్రి అనిత రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు పచ్చజెండా

**- విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం**

**- సీఎం చంద్రబాబుతో భేటీలో స్పష్టం చేసిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్**

**- పెరుగుతున్న ట్రాఫిక్, భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వ ప్రతిపాదన**

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం**



ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి భారీ శుభవార్త అందింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబుకు ఈ మేరకు ఈ సానుకూల స్పందన లభించడం గమనార్హం. సోమవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్న సీఎం చంద్రబాబు, ఇవాళ పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలోనే కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో ప్రాజెక్టుకు అనుమతి ఇస్తున్నట్లు ఖట్టర్ స్వయంగా చంద్రబాబుకు తెలిపినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో విశాఖ మెట్రో ఏర్పాటులో కీలక ముందడుగు పడినట్లయింది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైల్ ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్రానికి ప్రతి పాదనలు కూడా పంపింది. తాజాగా చంద్రబాబు పర్యటన నేపథ్యంలో విశాఖ ప్రాజెక్టుకు ఆమోదం లభించడంతో త్వరలోనే పనులు ముందుకు సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజయవాడ మెట్రో ప్రతిపాదనపై కూడా త్వరలో స్పష్టత రావచ్చని అధికారులు భావిస్తున్నారు.

# సంపాదకీయం

## అందరి చూపు సుప్రీం వైపు



సర్ ప్రక్రియలో ఎలాంటి ఆటంకం కలిగించేందుకు అనుమతించబోమని, అన్ని రాష్ట్రాలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ విషయంలో అవసరమైతే ఆదేశాలు జారీ చేస్తామని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న ఓటరు జాబితా సమగ్ర సవరణ అంశంపై దాఖలైన పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ అధికారుల పేర్లు ఇవ్వాలని ఎన్నికల సంఘం రాష్ట్రాన్ని ఎప్పుడూ కోరలేదన్నారు. దీనికి సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్ స్పందిస్తూ ప్రస్తుతం 8,500 మంది అధికారుల జాబితాను సమర్పించామని, దాన్ని కోర్టు స్వీకరించాలని కోరారు. దీనికి సీజేఐ స్పందిస్తూ ఆ జాబితాలో అధికారుల పేర్లు, హోదాలు, పనిచేసే ప్రాంతాల వివరాలు ఉన్నాయా అంటూ ఆరా తీశారు. వారిని ఎలా సంప్రదిస్తారు? మరుసటి రోజే సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల (ఈఆర్‌వో) వద్ద రిపోర్ట్ చేయగలరా? అంటూ ప్రశ్నించగా.. దానికి న్యాయవాది దివాన్ అవునని సమాధానం ఇచ్చారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సమీక్షలో భాగంగా పశ్చిమబెంగాల్ లోని ఓటర్ల జాబితాల్లోంచి వేలాది మంది ఓటర్లను అనర్హులుగా తొలగించారు. రాజ్యాంగ విరుద్ధంగా ఈ విధంగా తొలగించడం అన్యాయమని ధ్వజమెత్తుతూ దీనిపై తక్షణం జోక్యం చేసుకోవాలని కోరుతూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సుప్రీంకోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కావడం సంచలనం కలిగించింది. నిజాయితీగా అర్హులైన ఓటర్లకు జాబితాలో చోటు లభించాలి. ఈమేరకు హామీ ఇవ్వాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌దే. ప్రత్యేక సమగ్ర సర్వే చేపట్టక ముందు పశ్చిమబెంగాల్ ఓటర్ల జాబితాలో 7.66 కోట్ల వరకు ఎంట్రీలు ఉండేవి. అందులోంచి 58 లక్షల పేర్లను తొలగించిన తరువాత ఎన్నికల కమిషన్ నమూనా జాబితాను ప్రకటించి 1.16 కోట్ల ఎంట్రీల్లో తార్కిక వైరుధ్యాలు ఉన్నాయని వెల్లడించింది. ఇది క్షేత్రస్థాయి వాస్తవాలను విస్మరించి చేసిన ఒక ప్రయత్నం లేదా నిర్ణయాన్ని సమర్థించుకోవడానికి ఉపయోగించే తప్పుడు సాకును తెలియజేస్తుందని చెప్పవచ్చు. ఈ పొంతనలేని అసంబద్ధమైన పదజాలాన్ని ఉపయోగించి ఎన్నికల సంఘం పశ్చిమబెంగాల్ ప్రజలను తమ పాలకులను ఎన్నుకునే హక్కు నుంచి దూరం చేయడమే అవుతుంది. ఓటు వేసే హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభంలా ఆచరణలో ఉంటోంది. భారత దేశం వివిధ భాషలు, మాండలికాలు కలిగిన బహుళ భాషా సమాజం ప్రపంచం లోనే అత్యధికంగా భాషా వైవిధ్యం కలిగిన దేశాల్లో ఒకటిగా భారత్ పరిగణించబడుతోంది. రాజ్యాంగం లోని 8వ షెడ్యూల్‌లో 22 భాషలకు గుర్తింపు కలిగినప్పటికీ దేశవ్యాప్తంగా వందలాది భాషలు వాడుకలో ఉన్నాయి. ఈ భాషల్లో సరైన నామవాచకాలు రాసేటప్పుడు తేడాలు, అనివార్యమైన తప్పులు చోటు చేసుకోవచ్చు. దీదీ వాదనలను న్యాయమూర్తులు జోయ్‌మల్య బాగ్చి, వీఎం పంచోలిలతో కూడిన ధర్మాసనం అంగీకరించింది. సీఎం ఆవేదనలో నిజం ఉందని, ప్రతీ సమస్యకూ పరిష్కారం ఉంటుందని హామీ ఇచ్చింది. అనంతరం మమతా బెనర్జీ పిటిషన్‌పై స్పందన కోరుతూ ఎన్నికల సంఘానికి ధర్మాసనం నోటీసు కూడా జారీ చేసింది.విచారణ సందర్భంగా.. ఈసీఐపై మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ప్రక్రియలో ఆధార్‌ను అంగీకరించకుండా కోర్టు ఆదేశాలను ఎన్నికల సంఘం ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. ఎన్నికల ముందు తమ రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని మండిపడ్డారు. సర్ ఒత్తిడి కారణంగా 100 మందికిపైగా ప్రజలు మరణించారని దీదీ ఆరోపించారు.

అనేక మంది ఆసుపత్రి పాలయ్యారన్నారు. ప్రజల హక్కులను కాపాడండి అంటూ దీదీ తన వాదనలను ముగించారు.పురుషులు, మహిళలు వయసులో తేడాలు, 15 ఏళ్ల కన్నా తక్కువ లేదా 50 ఏళ్ల వరకు తమ తల్లిదండ్రులకు తమకు తేడా ఉండవచ్చు. కొన్నిసార్లు దంపతులకు ఆరు లేదా అంతకన్నా ఎక్కువ సంతానం ఉండవచ్చు. చాలా మంది మహిళలు తమ పేరు చివరన తమ భర్త పేరు చేర్చుకుంటుంటారు. ఇవన్నీ భారత దేశ ప్రజాజీవనంలో వాస్తవాలే తప్ప ఓటర్ల జాబితాలో పేర్లను కొట్టేసినంత శక్తివంతమైన తార్కిక వ్యత్యాసాలు కావు. ఈ సమస్యలను సుప్రీం కోర్టే స్వయంగా ప్రస్తావించిందని గుర్తు చేసుకోవాలి. ఓటర్ల జాబితాల్లోంచి పేర్లను తొలగించడానికి వాటిని సాకుగా ఉపయోగించడంపై తన అసమ్మతిని వ్యక్తం చేసింది కూడా. ఈ అసంబద్ధ కారణాలను ఎన్నికల కమిషన్‌కు ఎత్తిచూపడానికి తన వాదనలు వినిపించగా వాటిని ఎన్నికల కమిషన్ తిరస్కరించిందని మమతా బెనర్జీ ఆరోపిస్తున్నారు.ఇక చేసేది లేక ఆమె నేరుగా సుప్రీం కోర్టు ముందు హాజరై తన వాదనలను వినిపించారు. దీనికి సుప్రీం కోర్టు స్వాగతించింది. ఈ గజిబిజి వ్యవహారంలో మరింత సున్నితంగా వ్యవహరించాలని ఎన్నికల కమిషన్‌కు సుప్రీం కోర్టు సూచించింది. మమతా బెనర్జీ వాదించిన అంశాలు ఒక సమస్యకు ప్రాధాన్యం ఇవ్వాలని మనల్ని అడుగుతున్నాయి. వి మనదేశం ప్రజాస్వామ్యయుతంగా పనిచేయడానికి కీలకమైన అంశాలు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ప్రకారం ఏ వ్యక్తి తన జీవితాన్ని లేదా వ్యక్తిగత స్వేచ్ఛను కోల్పోకూడదు. చట్టం ద్వారా నిర్దేశించిన ప్రక్రియ ద్వారా తప్ప మరెప్పుడూ అలా జరగకూడదు. ప్రతి పౌరుడికీ గౌరవంగా జీవించే ప్రాథమిక హక్కు ఉంటుంది. అదే విధంగా సర్వసత్తాక గణతంత్ర దేశంలో ప్రతి పౌరునికీ ఓటు వేసే ప్రాథమిక హక్కు ఉంటుంది. కాబట్టి దానిని జీవించే హక్కుతో సమానంగా పరిగణించాలి. ఓటరు జాబితా నుంచి ఎవరిని తొలగించినా చట్ట నిబంధనల ప్రకారం మొదట సరైన విధానాన్ని అవలంబించాలి. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటర్లు ఎవరినైనా అనర్హులని ప్రకటిచడం వెనుక పోల్ ప్యానెల్‌లో పనిచేసే అధికారుల ఇష్టాయిష్టాలు, అభిరుచులు మాత్రమే బలీయమైన కారణం కాకూడదు. భారతీయులు ప్రతివారూ ఓటు వేయాలి.ఎందుకంటే అది వారి ప్రాథమిక హక్కు. అంతే తప్ప ఎన్నికల కమిషన్ దయాభిక్ష కాదు. ఈ హక్కు ఒక సౌకర్యవంతమైన దృశ్యం కాదని వాదించడానికే పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సుప్రీం కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. బీహార్ తరువాత గత నవంబర్ 4 నుంచి 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల కమిషన్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో కూడా ఇది సాగుతోంది. ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఈ రెండో దశలో కూడా అనేక లోపాలు కనిపిస్తున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నా ఎన్నికల కమిషన్ పట్టించుకోవడం లేదు. ఓటర్ల జాబితా తయారీ అన్నది సమ్మిళిత ప్రక్రియగా ఉండాలి తప్ప ఓటర్లను మినహాయించేలా ఉండకూడదని సుప్రీం కోర్టు అనేక సార్లు సూచించినా ఆ సూచనలను సరిగ్గా పాటించడం లేదు. బీహార్‌లో చాలా ఎక్కువ సంఖ్యలో ఓటర్లు తమ హక్కును కోల్పోయే రిస్కును తెచ్చిపెట్టిందని విపక్షాలు, వివిధ వర్గాల ప్రజలు తీవ్రంగా ఆందోళన వెలిబుచ్చారు. బీహార్‌లో సాధారణ నివాసులను తొలగించలేదని, వలసవాదులను మాత్రమే టార్గెట్‌గా పెట్టుకున్నామని ఎన్నికల కమిషన్ నమ్మబలికింది. అయినా ఎక్కువ శాతం మహిళలే జాబితాల్లోంచి తొలగించబడ్డారు. ఈ క్రమ రాహిత్యాలు ఎన్నికల కమిషన్ విధానపరమైన చట్రంలో రూపొందినట్టు కనిపిస్తోంది. పశ్చిమబెంగాల్‌లో కూడా ఇదే కొనసాగడం ఆందోళన కలిగించే విషయం.

# మొదట మున్సిపాలిటీ, తరువాత పంచాయతీ ఎన్నికలు..

**విజయవాడ – సూర్య వాస్తవం**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తోంది. మార్చి 9వ తేదీన మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీకాలం ముగియ వస్తుండటంతో, సకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ సిద్ధమవుతోంది. కొత్త ఓటర్ల జాబితా తయారు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ నోటిఫికేషన్లు జారీ చేశారు.ఏపీలో మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం వచ్చే నెల 17తో ముగియనుంది. మరోవైపు గ్రామ పంచాయతీలో పదవీకాలం ఏప్రిల్ 2న ముగియనుంది. ?మున్సిపల్ పోరుకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే జిల్లాల వారీగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. 2026 జనవరి 1వ తేదీని ప్రామాణికంగా తీసుకుని కొత్త ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఎస్ఈసీ ఆదేశించింది. మార్చి 9న ఫోటోలతో కూడిన తుది ఓటర్ల జాబితాను ప్రచురించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఏపీలో మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థలు (మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు) ఉన్నాయి. వీటిలో మెజారిటీ స్థానాలకు ఈ విడతలో ఎన్నికలు జరగనున్నాయి. 13,351 పంచాయతీలలో ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు మొదలు కానున్నాయి. ఇప్పటికే వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియపై అధికారులు చర్యలు చేపడుతున్నారు. మున్సిపల్ ఎన్నికల ఓటర్ జాబితాకు నోటిఫికేషన్ రావడమంటే ఎన్నికల నగరాలో తొలి ఘట్టం అని తెలిసిందే. స్థానిక సంస్థల నోటిఫికేషన్ తేదీపై స్పష్టత రావడంతో ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ, వైసీపీ రాజకీయ సమీకరణాలు మొదలుపెడతాయి.




# మున్సిపల్ ఎన్నికల తర్వాత పదవులు...

**హైదరాబాద్ – సూర్య వాస్తవం**



మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులను భర్తీతో పాటు క్యాబినెట్ విస్తరణ చేయనున్నారా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఎన్నికలకు ముందు ఆ తర్వాత నేతలకు ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి పదవులతో పాటు కార్పొరేషన్ పదవులు కట్టబెట్టాలని భావిస్తున్నారట. అయితే కొందరు తమకు పదవులు ఇవ్వకపోతే ఊరుకునేది లేదని అల్టిమేటం జారీ చేస్తున్నారట.ఇంకొందరు అయితే తమకు పదవులు ఇవ్వకపోయినా సరే, కానీ వేరే పార్టీ నుంచి వచ్చిన వలస నేతలకు పోస్టులు ఇవ్వొద్దని అగ్రనేతలకు తేల్చి చెబుతున్నారట. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కాంగ్రెస్ పార్టీలో పదవుల జాతర స్టార్ట్ కానుందట.క్యాబినెట్‌లో మిగిలిన రెండు మంత్రి పదవులతో పాటు పలు కీలకమైన కార్పొరేషన్ పదవులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోందట. మరోవైపు కులసంఘాల కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీపై కూడా ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే మున్సిపల్ ఎన్నికల కోడ్ రావడంతో పదవుల భర్తీకి బ్రేకులు పడ్డట్లు చెప్పుకుంటున్నారు.

ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులు భర్తీ చేస్తామని చెబుతున్నారట ప్రభుత్వ పెద్దలు.క్యాబినెట్ బెర్తుల కోసం హస్తం పార్టీలో హెవీ కాంపిటేషన్ ఉంది. సామాజిక వర్గాల వారీగా అమాత్య యోగం కోసం పోటీ పడుతున్నారు నేతలు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఇక రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి గట్టి పట్టుబడుతున్నారు.ఢిల్లీకి వెళ్లి పార్టీ అధిష్టానానికి విన్నవించుకున్నారు. ఇంతలో సీఎం రేవంత్ రెడ్డి పరిగి సభలో చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని మున్సిపల్ శాఖ మంత్రిని చేస్తానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్ ఫ్లోలో అలా మాట్లాడారా లేక రంజిత్‌రెడ్డిని మంత్రి చేయబోతున్నారా అనేది డిస్కషన్ పాయింట్‌గా మారింది.ఈ క్రమంలోనే వలస వచ్చిన నేతలకు కాకుండా..పార్టీలో ముందు నుంచి ఉన్నవారికి గతంలో హామీ ఇచ్చినవారికి అమాత్య పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు నేతలు. ఇక బీసీ వర్గం నుంచి కూడా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేరు ప్రధానంగా చర్చకు వస్తున్నా..విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వంటి వారు పోటీ పడుతున్నారు.ఎన్నికల కోడ్ ముగియగానే ప్రభుత్వం భర్తీ చేయాల్సిన కీలక పదవుల్లో మహిళా కమిషన్ ఒకటి. మహిళా కమిషన్ ఛైర్మన్‌తో పాటు సభ్యులుగా..కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కీలకంగా వ్యవహరించిన మహిళలకే అవకాశం ఇవ్వాలని హస్తం పార్టీ మహిళా నేతలు కోరుతున్నారు. అయితే ఈ పదవిని ప్రస్తుత జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఇవ్వబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది గ్రేటర్ మేయర్ విజయలక్ష్మి పదవీకాలం ముగుస్తుంది. ఆ త్వరాత ఎన్నికల కోడ్ ముగియగానే విజయలక్ష్మికి మహిళా కమిషన్ ఛైర్మన్ పదవి కట్టబెట్టబోతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై మహిళా కాంగ్రెస్ నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతగానో కష్టపడిన తమను కాదని వేరే పార్టీలో పదవులు అనుభవించిన వారికి మహిళా కమిషన్ లాంటి కీలక పదవి ఇవ్వడం సరైన పద్ధతి కాదని పార్టీ పెద్దల దగ్గర గోడును వెళ్లబోసుకున్నారట.వాస్తవానికి ఇప్పటివరకు పనిచేసిన మహిళా కమిషన్ ఛైర్మన్ కేవలం ఏడాదిన్నర మాత్రమే పదవిలో కొనసాగారు. కమిషన్ పదవీకాలం ఐదేళ్లు కాగా.. మూడున్నరేళ్లు ఈ పదవిలో ఉన్న సునితా లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో రాజీనామా చేశారు. దీంతో మిగిలిన ఏడాదిన్నర కోసమే నేరెళ్ల శారదకు అవకాశం ఇచ్చారు. ఏడాదిన్నర కాలం కూడా సమర్థవంతంగా పనిచేశారన్న పేరు కూడా తెచ్చుకున్నారు.

దీంతో ఆమెకు ఎక్స్‌టెన్షన్ ఖాయమనే అంతా భావించారు.అయితే కేకే కూతురు, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి పదవీకాలం ఈ నెల ముగుస్తుండడంతో ఆమెకు మహిళా కమిషన్ ఛైర్మన్ పోస్టు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసమే ఇప్పటివరకు శారదకు ఎక్స్ టెన్షన్ ఇవ్వకుండా..కొత్త వారితో భర్తీ చేయకుండా ఆపారన్న టాక్ నడుస్తోంది. దీనిపై ఒరిజినల్ కాంగ్రెస్ మహిళా నేతల్లో అసహనం వ్యక్తం అవుతోంది.డిమాండ్లు, అభ్యంతరాలు, ఆశావహులు ఈక్వేషన్స్ ఎలా ఉన్నా..మార్చి ఫస్ట్ వీక్‌లో కాంగ్రెస్ పార్టీలో పదవుల పందేరం మాత్రం పక్కా అన్న టాక్ వినిపిస్తోంది. అయితే పదవుల పందేరంలో ఒరిజినల్ కాంగ్రెస్ వర్సెస్ కొత్త కాంగ్రెస్ నేతల్లో ఎవరి ఆశలు నెరవేరుతాయో చూడాలి మరి.



# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న బీటెక్ రవి

**- ఇడుపులపాయ జనసేన నాయకులు పోతిరెడ్డి చలపతి**



**వేంపల్లె - సూర్య వాస్తవం :** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ, ప్రతి కార్యకర్తను సమానంగా గౌరవించే నాయకుడిగా బీటెక్ రవి ప్రత్యేక గుర్తింపు పొందారని ఇడుపులపాయ జన సేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి కొనియాడారు. మంగళవారం పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి పుట్టిన రోజు సందర్భంగా పులివెందులలోని టీడీపీ కార్యాలయంలో ఆయనను కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, ప్రతి కార్యకర్తను సమానంగా గౌరవించే నాయకుడిగా బీటెక్ రవి ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

# బాల్య వివాహ రహిత జిల్లాగా అనంతను తీర్చిదిద్దాలి

**- అనంత కలెక్టర్ ఆనంద్**



**అనంతపురం- సూర్య వాస్తవం:** బాల్య వివాహ రహితంగా అనంతపురం జిల్లాను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లో ఐసీడీ ఎస్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో 'బాల్య వివాహ విముక్త భారత్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా, బాల్య వివాహ ముక్త్ భారత్ ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మూడు నెలల పాటు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు నిర్వహిస్తే ఎదురయ్యే చట్టపరమైన శిక్షలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణాధికారి ఆర్.మంజునాథ, డీఆర్‌డీఏ పీడీ శైలజ, సఖి సెంటర్ మేనేజర్ శాంతామణి, డీవీసీ సోషల్ కౌన్సిలర్ ఉమా, లీగల్ కౌన్సిలర్ నర్మదా డీసీపీయూ నుంచి తోపు వెంకట్ కుమార్, సమీర్, వసంతలక్ష్మి, చైల్డ్ హెల్ప్‌లైన్ ఇర్ఫాన్, నిర్మల పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**- తోటివారి ప్రాణాలను కాపాడే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం**






**పులివెందుల- సూర్య వాస్తవం :** పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి జన్మదినాన్ని పురస్కరించు కొని మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్య క్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళ వారం కడప జిల్లా తెలుగు యువత కార్యదర్శి అక్కులగారి విజయకుమార్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన భారీ రక్తదాన శిబిరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అక్కులగారి విజయ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి బీటెక్ రవి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారిని ఆక్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి ఘన స్వాగతం పలికి ఏర్పాటుచేసిన భారీ కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రక్తదాతలను స్వయంగా కలిసి, సామాజిక దృక్పథంతోముందుకు వచ్చిన యువతను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ "జన్మదినం సందర్భంగా ఆడంబరాలకు దూరంగా, తోటివారి ప్రాణాలను కాపాడే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం. అక్కులగారి విజయ కుమార్ రెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు తలపెట్టిన ఈ కార్యక్రమం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది. ప్రజా సేవలో భాగస్వామ్యం కావడమే నాకు లభించే గొప్ప పుట్టినరోజు కానుక" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి, తుగుట్ల మధుసూదన్ రెడ్డి, పుష్ప నాథ్, తుగుట్ల సిద్ధారెడ్డి, రఘునాథ్ రెడ్డి, మరియు భారీ సంఖ్యలో యువత పాల్గొని రక్తదానం చేశారు. కూటమి నాయ కులు, కార్యకర్తలు, బీటెక్ రవి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆల్మట్టి ఎత్తు పెంచితే ఆంధ్రుల నోట్లో మట్టే

- పాలమూరు - రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడ్డుకోవాలి
- 2026-27 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్లో వ్యవసాయం, సాగునీటి రంగాలకు 25 శాతం కేటాయించాలి
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం :** ఎగువ రాష్ట్రమైన కర్ణాటక ప్రభుత్వం కృష్ణా నది మీద నిర్మించిన ఆల్మట్టి ఎత్తు పెంచితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ప్రజల నోట్లో మట్టి కొట్టినట్లేనని రాజ్యసభ మాజీసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లిలో మీడియా సమా వేశంలో మాట్లాడుతూ కర్ణాటకలో కృష్ణా నది మీద నిర్మించిన ఆల్మట్టి డ్యామ్ ఎత్తు ప్రస్తుతం 519. 6 మీటర్లు ఉన్నదని, దీనిని 524,256 మీటర్ల ఎత్తుకు పెం చేందుకు కర్ణాటక ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తులసి రెడ్డి అన్నారు ఈ మేరకు ఎత్తు పెంచితే డ్యాంలో నీటి నిల్వ సామర్థ్యం ప్రస్తుతం ఉన్న 129.72 టీఎంసీల నుండి 279. 72 టీఎంసీలకు పెరుగుతుందని అనగా 150 టీఎంసీలు అద నంగా నిల్వ ఉంటుందని అన్నారు.కర్ణాటక ప్రభుత్వం భూ సేకరణ, పునరావాసం కోసం రు 87818 కోట్లు మంజూరు చేసిందన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచితే క్రిందికి నీళ్లు రావడం కష్టమవుతుందన్నారు. అప్పుడు క్రింది రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లోని సాగునీటి ప్రాజెక్టులైన కృష్ణా డెల్టా,నాగార్జునసాగర్, శ్రీశైలం ఆధారంగా నిర్మించిన తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా,వెలుగొండ ప్రాజెక్టులు నిరు పయోగమవుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎడారి అవుతుంద న్నారు. దీనికి తోడు ఎగువ రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రం పాల మూరు - రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలను అక్రమంగా నిర్మిస్తోంది. ఈ రెండు ప్రాజెక్టులకు నీటి కేటాయింపులుగాని, కేంద్ర జల సంఘం సిఫారసు గానీ,కృష్ణా నది యాజమాన్య బోర్డు సిఫారసు గానీ, అపెక్స్ కౌన్సిల్ అనుమతి గానీ లేవు. విభజన చట్టంలో 11వ షెడ్యూల్లో ఈ ప్రాజెక్టుల ప్రస్తావనే లేదు.అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం 90 టీఎంసీల సామ ర్థ్యంతో పాలమూరు రంగారెడ్డి, 30 టీఎంసీల సామర్థ్యంతో డిండి ఎత్తిపోతల పథకాలను అక్రమంగా నిర్మిస్తోంది.ఆల్మట్టి ఎత్తు పెంపును అడ్డుకునేటందుకు, పాలమూరు రంగారెడ్డి, డిండి అక్రమ ఎత్తిపోతల పథకాలను అడ్డుకునేటందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చట్టపరంగా, రాజకీయపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని తులసి రెడ్డి సూచించారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీనికం తటికీ కారణం రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి తక్కువ నిధులు కేటాయించడం, కేటాయించిన నిధులను కూడా ఖర్చు పెట్టక పోవడమే కారణం. అదేవిధంగా వ్యవసాయ రంగానికి గుండె కాయ లాంటి సాగునీటి రంగం నిధుల కొరతతో నత్తనడక సాగుతోంది.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు వ్యవసాయం, సాగునీరు తదితర అనుబంధ రంగాలకు బడ్జెట్లో ఎక్కువ శాతం నిధులు కేటాయించేవి. అందువల్ల కాంగ్రెస్ పాలనలో వ్యవసాయము పండుగ అనే వాతావరణ ఉండేది. సాగునీటి ప్రాజెక్టులు కొన్ని పూర్తి కావడం, కొన్ని సింహభాగం పూర్తి కావడం జరిగింది. తర్వాత అధికారంలోకి వచ్చిన టిడిపి, వైకాపా కూటమి ప్రభుత్వాలు వ్యవసాయం, సాగునీరు అను బంధ రంగాలకు బడ్జెట్లో నిధుల కేటాయింపును గణనీయంగా తగ్గించాయి.కనీసం 2026- 27 బడ్జెట్లోనైనా వ్యవసాయం, సాగునీరు, అనుబంధ రంగాలకు 25 శాతం అనగా 87 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

## ఉపాధి హామీ పరిరక్షణ

# యాత్రను జయప్రదం చేయండి

**- పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి**



**వేముల - సూర్య వాస్తవం :** ఈ నెల 14న కడప జిల్లాలో వైఎస్ షర్మిల రెడ్డి చేపట్టే ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయాలని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం వేముల మండలం చాగలేరు, గొల్లగూడూరు గ్రామాల్లోని ఉపాధిహామీ కార్మికులను కలిసిన పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి, వేముల మండలం అధ్యక్షులు వెంకటేష్ బాబు, పులివెందుల నియోజకవర్గ కిసాన్ సెల్ అధ్యక్షులు బద్రీనాథ్,మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మాబు,జిల్లా కార్యదర్శి సాయి కుమార్ రెడ్డి, నాయకులు సాయి ,సంజయ్, ప్రమోద్ తధీతరులు ఈ కార్యక్ర పాల్గొన్నారు. ఈ నెల 14వ తేదీన కడప జిల్లాలో వైఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు. వారు మాట్లాడుతు మహాత్మ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్రతో ఉన్నదని తెలిపారు. పేదల ఉపాధి పై దాడి చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని,ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు గ్రామ గ్రామంలో ఉద్యమ రూపంలో పోరాటం చేయాలని, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ సంరక్షణ యాత్ర చేపడుతున్నట్లు వైఎస్ఆర్ కడప జిల్లాకు ఈ నెల 14 వ తేదీన రానున్నట్లు తెలియజేశారు. కావున ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయాలని ఉపాధిహామీ కార్మికులకు తెలియజేసారు.




# వైభవంగా బండలాగుడు పోటీలు





**లింగాల - సూర్య వాస్తవం :** పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కుని, లింగాల మండలం దొండ్లవాగు గ్రామంలో నేడు బండ లాగుడు పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. లింగాల మండల టీడీపీ ఇన్‌చార్జ్ దేవిరెడ్డి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పోటీలను మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బండలాగుడు పోటీలను ప్రారం భించారు. వేంపల్లి మండల పరిశీలకులు అజ్జుగుట్టు రఘు నాథరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 13 జతల ఒంగోలు జాతి ఎద్దులు ఈ పోటీలలో పాల్గొనగా, వాటి పౌరు షాన్ని, బలాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్య క్రమంలో ప్రజలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల కోసం

# పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల కోసం పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం గుత్తి మండలం సేవాగఢ్ లోని సేవాలాల్ మహారాజ్ ఆలయం పక్కనున్న సమావేశ హాల్ లో ఈనెల 13, 14, 15వ తేదీలలో నిర్వహించే శ్రీ సేవా లాల్ మహారాజ్ జయంతి వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు పక్కాగా ఉండాలని, ఎంట్రీ, ఎగ్జిట్ జాగ్రత్తగా చూ సుకోవాలని, ఆర్డీఓ, డిఎస్పీ సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. శానిటేషన్ కోసం అవసర మైన సిబ్బందిని నియమించాలని, ఇబ్బంది లేకుండా శానిటేషన్ చేపట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ట్రస్ట్ వారితో సమన్వయం చేసుకుని తాగునీరు అందించాల న్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, సిసిటివి కెమె రాలను ఏర్పాటు చేసుకుని మానిటర్ చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని, జయంతి వేడుకలను విజయ వంతం చేయాలని ఆదేశించారు. అనంతరం శ్రీ జగ దాంబ మాత దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ అశ్విన్ మనిదీప్, గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్బి శ్రీనివాస్, శ్రీ సేవాలాల్ మహ రాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు కేశవ నాయక్,ట్రస్ట్ నుంచి అశ్వ త్థనాయక్, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, డీఎల్డిఓ విజ యలక్ష్మి, సేవాగఢ్ సర్పంచ్ వెంకటేష్, గుంతకల్లు మున్సి పల్ కమిషనర్ జబ్బర్ మియా, ఐ.అండ్.పీఆర్ డిఐపి ఆర్ఓ ఏ.బాల కొండయ్య, ఎక్సైజ్ ఎస్ఐ పి.గోపాల్, సిబ్బంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.





# తప్పనిసరి పరిస్థితుల్లోనే సిజేరియన్‌లు చేయాలి

### - డీఎంహెచ్ఓ డా.ఈ బి.దేవి



**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం:** సాధారణ కాన్పు సాధ్యం కాని సందర్భంలో సిజేరియన్ చేయాలని అలా అని సిజేరియన్ అవసరం లేని కాన్పులకు సిజేరియన్ చేయడం సరైనది కాదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈబి దేవి పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాల యంలో జిల్లాలో గత నెలలో జరిగిన మాతృ శిశు మరణాలపై సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా పుట్లూరు మండల పరిధిలో పసాల సరస్వతి అనే మహిళ కాన్పు సందర్భంగా మరణించడంపై విచారణ చేస్తూ సంబంధిత వైద్యులు సిబ్బందిపై మండిపడ్డారు. ఆ మహిళకు సకాలంలో సిజరిన్ చేసి ఉండవలసినదని విశ్లే షించారు. మృతురాలి కుటుంబ సభ్యులు సిజరిన్ వద్దన్నారని అందువల్ల తాము చేయలేకపోయామని సంబంధిత డాక్టర్ చెప్పడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. పరిస్థితు లకు అనుగుణంగా కాన్పులు జరపాలని తద్వారా మాతృ మరణాలు నివారించాలని, కుటుంబ సభ్యులకుసకాలంలో అవగాహన కల్పించ వలసిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని జిల్లా వైద్యాధికారి పేర్కొన్నారు. అవగాహన కల్పించకపోయిన మహిళా సూపర్వైజర్, ఆరోగ్య కార్యకర్త, ఆశలకు మెమోలు జారీ చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది గర్భవతులకు సరైన అవగాహన ,ఆరోగ్య విద్య అందించాలని కోరారు. అలాగే మహిళా కాన్పు విషయంలో సిజేరియన్ అవసరమైన సందర్భంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన తాడిపత్రిలోని నిహార ఆసుపత్రికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గత నెల రోజులుగా జరిగిన ఆరు శిశు మర ణాలపై కూడా సమీక్ష నిర్వహించి భవిష్యత్తులో జరగకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు వివరించారు. అలాగే భవిష్యత్తులో మాతృ మరణాలు శిశు మరణాలు జరగకుండా ఉండేందుకు తీసుకోవలసిన పలు విషయాలను తెలియ పరిచారు. ముఖ్యంగా ప్రతి గర్భిణి అంగన్వాడి సెంటర్‌లో ఇచ్చే పోషకాహారం తినేలాగా ఏఎన్ఎం, ఆశా తగు చర్యలు తీసు కోవాలని, గర్భం దాల్చి రిజిస్ట్రేషన్ అయిన వెంటనే వారికి అందించేటువంటి వైద్య సేవలు అలాగే డెలివరీ తర్వాత 42 రోజులు పాటు తల్లి బిడ్డకు అందించేటువంటి వైద్య సేవలు పట్ల నిర్లక్ష్యం లేకుండా వైద్య సేవలు అందించినట్లయితే తల్లి బిడ్డ మరణాలను అరికట్టవచ్చని తెలియజేశారు. తక్కువ బరువుతో పుట్టిన పిల్లలను గుర్తించి వారిని వెంటనే న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్లో చేర్పించాలని ఆదేశించారు. అంతిమంగా మాతృ మరణాలు శిశు మరణాలు జరగకుండా సంబంధిత అనుబంధ శాఖలతో సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఐ ఓ.డాక్టర్. శేష భూషణ్ రెడ్డి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గైనకాలజీ విభాగం వైద్యులు డాక్టర్ రేణుక, చిన్నపిల్లల విభాగం వైద్యులు డాక్టర్ దినకర్,లోకనాథ్, అనస్థీషియా విభాగం డాక్టర్ సోమశేఖర్, అలాగే డిఎంహెచ్వో కార్యాలయ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ విష్ణుమూర్తి, డిపిహెచ్ఎన్ఓ ప్రమీల, హేమలత, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌సీ కమిషన్, ఐఆర్ -ఆర్థిక బకాయిలపై

# అసెంబ్లీలో ప్రాతినిధ్యం చేయాలి

### - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి వినతి



**పులివెందుల - సూర్య వాస్తవం:** పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని పులివెందుల ప్రాంత యూటీఎఫ్ నాయకులు మంగళవారం కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా యుటిఎఫ్ పులివెందుల ప్రాంతీయ కన్వీనర్ కాయపాటి రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఎన్నికలకు ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను తీర్చలేదని అన్నారు. దీనివల్ల ఉపాధ్యాయులు ఆర్థికంగా తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని అన్నారు. డిమాండ్లలో ప్రధానంగా పిఆర్సి కమిషన్ నియమించి వెంటనే 29 శాతం ఐఆర్‌ను ప్రకటించా లని, ఉద్యోగులకు రావాల్సిన డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలని, సరెండర్ లీవ్స్ బిల్లులు, పిఎఫ్ లోన్లు, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను చెల్లించాలని, సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ రించాలని, 2004కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మరియు ఇటీవల ఉద్యోగస్తులకు నష్టాన్ని కలిగించే విధంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన పెన్షన్ రూల్స్ -2026 డ్రాఫ్ట్ ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వీటన్నింటినీ పరిష్కరించే దిశలో ఈనెల 11 నుండి జరగబోయే రాష్ట్ర బడ్జెట్ సమా వేశాల్లో సమస్యలను ప్రస్తావించి, ఉద్యోగులకు రావలసిన సుమారు 25 వేల కోట్ల ఆర్థిక బకాయిల చెల్లింపుల కొరకు బడ్జెట్లో తగిన నిధులను కేటాయించే విధంగా ప్రాతినిధ్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. కానీ పక్షంలో డిమాండ్ల సాధన కొరకు ఈనెల 17వ తేదీన యుటిఎఫ్ "చలో విజయవాడ" పేరుతో భారీ ఉద్యమాన్ని చేపట్టబోతున్నామని సూచించారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండలం యుటిఎఫ్ అధ్యక్షుడు సూర రమేష్ బాబు, వెంకటకృష్ణ, రవీంద్ర, ఆంజనేయులు మహమ్మద్ గౌస్, ఇతర యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ



### - ఎర్రబల్లి హరిజనవాడలో బిటెక్ రవి జన్మదిన వేడుకలు

**పులివెందుల రూరల్ - సూర్య వాస్తవం :** పులివెందుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి పుట్టినరోజు సందర్భంగా పులివెందుల మండలం ఎర్రబల్లి హరిజనవాడ, ఈ కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మద్దూరు వెంకటరామిరెడ్డి, చంటిమిరెడ్డి ఈశ్వర్ రెడ్డి, ముచ్చుకోట్ల సుధాకర్, ఖాదరాబాద రా హరి, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు హాజరై వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పులివెందుల నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో భగవంతుని ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేసే విధంగా ఆశీర్వదించాలని కోరుకుంటూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ రెండవ ఉత్సవం





**పామిడి - సూర్య వాస్తవం:** స్థానిక పామిడి పట్టణంలోని వాణి నగర్ లోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన వెలసిన రేణుక ఎల్లమ్మ దేవత ఉత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. వేకువ జామున అమ్మవారికి పలు రకాల అభిషేకాలు జరిపారు. తదుపరి పట్టణ పురవీధులలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని మేళతాలాల తోపాటు డ్రమ్స్ వాయిద్యం, గురవయ్య ఆటపాటలు కోలాటాల మధ్య అంగరంగ వైభవోపేతంగా గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం బెస్త వేణు,వరాలమ్మ దంపతుల సహాయార్థంతో రోజంతా నిరంతర అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. తదుపరి రాత్రి 7 గంటలకు కొప్పుల కొండ బెస్త సుబ్రమణ్యం ఓబులేసు వెంకట్రాముడు ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి కావించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పూజారి రామేశ్వరమ్మ, ఆలయ కమిటీ సభ్యులు రంగనాయకులు మహాదేవ్ ఓబులపతి సుబ్బరాయుడు అశోక్ ఓబులేసు తదితరులు కార్యనిర్వాహకులుగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తాదులు, ప్రజలు కూటమి నాయకుడు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దివ్యాంగులకు గృహోపకరణాల వితరణ

### - సేవయే లక్ష్యం - ప్రేమయే మార్గం

### - సప్తగిరి హోటల్ యజమాని కంభం నారాయణరెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం:** దివంగత కంభం తులశమ్మ నాల్గవ వర్ధంతిని పురస్కరించుకొని, స్థానిక ముద్దనూరు రోడ్డు లోని వికలాంగుల కమ్యూనిటీ భవన్‌లో ఏర్పాటుచేసిన ఒక సంస్మరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కంభం నారాయణరెడ్డి, వారికుటుంబ సభ్యులు తులశమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి, ఆమెపవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండునిమిషాలపాటు మౌనం పాటించారు. అనంతరం వారి కుమారుడు కంభం జగదీశ్వర్ రెడ్డి సమ కూర్చిన కూల్ వాటర్ క్యాన్లను 30 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. చల్లని మనసున్న కంభం తులశమ్మ జ్ఞాప కార్థం, రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని దివ్యాంగులకు చల్లని నీటి క్యాన్లను అందించిన కంభం కుటుంబసభ్యులకు వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి ధన్య వాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో సప్తగిరి హోటల్ యజమాని కంభం నారాయణరెడ్డి, వారి కుమారుడు కంభం జగదీశ్వరరెడ్డి, మనవరాలు లాస్యరెడ్డి, చప్పిడి రాజారెడ్డి, మల్లి కార్జునరెడ్డి, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మసీదుల్లో రాజకీయ కార్యక్రమాలు తగదు

**- ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష**



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** మైదుకూరు రోడ్డు లోని నజురుల్లా షా మసీదులో టీడీపీ నాయకులు రాష్ట్ర షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్ కు నిర్వ హించిన సన్మానం పూర్తిగా తప్పేనని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష అన్నారు. పట్టణం లోని ఇస్లాం పుర వీధిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మసీదు అనేది ప్రతి ఒక్కరూ సమానంగా నిలబడి నమాజ్ చేసే పవిత్ర ప్రార్థనా స్థలమని, అలాంటి ప్రదేశాలను రాజకీయ లేదా ప్రభుత్వ కార్యక్రమాలకు వేదికలుగా మార్చడం ఖురాన్ ఆదేశాలకు పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేశారు. పవిత్ర స్థలాలను రాజకీయ వేదికలుగా మార్చడం తీవ్రంగా ఖండనీయం అని అన్నారు. సన్మాన కార్యక్రమాలకు ప్రత్యేక హాళ్లు, ఫంక్షన్ హాళ్లు వినియోగించాలని సూచిస్తూ, అవసరమైతే తమ సొంత చాంద్ హాల్‌ను కార్యక్రమం చేయడానికి ఇచ్చేవాడినని ఇర్ఫాన్ భాష స్పష్టం చేశారు. ప్రొద్దుటూరు ముస్లిం ప్రజలు, అన్ని పార్టీలకు చెందిన ముస్లింలు ఈ కార్యక్రమం చూసి దిగ్రాంతి చెంది బాధ పడుతున్నారు. ఈ మొత్తం ఘటన పై ప్రొద్దుటూరుకు చెందిన మత పెద్దలు, ఆలీములు, ముఫ్తీలు మౌనం వీడి ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరారు. రాజ్యాంగం ప్రకారం భారత్ లౌకిక దేశమని, మత సంస్థల వ్యవహారాల్లో ప్రభుత్వం లేదా రాజకీయ నాయకుల జోక్యం ఉండకూడదని తెలిపారు. దేవాలయాలు, మసీదులు, చర్చిలు వంటి మత సంస్థల్లో రాజకీయాలకు ఎలాంటి స్థానం లేదని స్పష్టంగా పేర్కొన్నారు. అంజుమన్ కమిటీ రాజకీయ పార్టీలకు అతీతంగా, పూర్తిగా స్వతంత్రంగా పని చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంతో చట్టపట్టాలు వేసుకొని తిరుగుతూ, మసీదు వ్యవహా రాల్లో రాజకీయ ప్రభావం చూపుతున్నారనే తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ప్రొద్దుటూరులో కొంతమంది ముస్లిం వ్యక్తులు ఒక రింగ్ లా తయారై అంజుమన్ కమిటీని తమ చేతుల్లో బంధించి శాసిస్తు న్నారని, ఈ రింగ్ రాజకీయాలు మసీదుల పవిత్రతను మంటగలుపుతున్నాయని ఘాటుగా వ్యాఖ్యానించారు. మసీదు కమిటీల్లో ప్రెసిడెంట్లు, సభ్యులు ఐదు పూట్ల నమాజ్ కట్టుబడి పాటించే వారికే అవకాశం ఉండాలని సూచించారు. మసీదులో ప్రార్థనకు వచ్చే ప్రతి ఒక్కరూ సమానులే – ఎవరూ ఎక్కువ, తక్కువ కాదనే సూత్రాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. మసీదుల్లో ఇలాంటి సన్మానాలు, కార్యక్రమాలు జరగడం చూసి ముస్లిం ప్రజలందరూ విస్తుపోయి, తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పవిత్ర మసీదులు సన్మానాలకు నిలయంగా మారకూడదని, ప్రార్థనా స్థలాల గౌరవాన్ని కాపాడటం సమాజం మొత్తం బాధ్యత అని ఆయన తెలియజేసారు.

# హైవే వెలుతురు దెబ్బకు వరి పంట నష్టం

**- పెళ్లకూరు మండలంలో రైతుల ఆవేదన...**

**- సహాయ వ్యవసాయ సంచాలకుడి పరిశీలన**



**పెళ్లకూరు – సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం దిగువ చావలి గ్రామ పరిధిలో జాతీయ రహ దారికి (ఎన్‌హెచ్ఎఐ) ఆనుకుని ఉన్న వరి పొలాల్లో ఆశించిన స్థాయిలో ఎన్లు రాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దిగువ చావాలి గ్రామం సమీపంలో ఉన్న సుమారు ఐదు ఎకరాల సాగు భూమిలో, పంట నేల సగభాగంలో ఎన్లు పూర్తిగా రాకపోవడాన్ని గమనించిన రైతులు ఈ విషయాన్ని సహాయ వ్యవసాయ సంచాలకులు నాగార్జునసాగర్ దృష్టికి తీసుకువచ్చారు. రైతుల విజ్ఞప్తి మేరకు సంఘ టనా స్థలాన్ని నాగార్జునసాగర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైవేకు ఆనుకుని ఉన్న పొలాల్లో ఈ సమస్య ఎందుకు తలెత్తిందన్న అంశంపై సమగ్రంగా పరిశీలన చేపడతామని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తల బృందాన్ని తీసుకు వచ్చి పంట స్థితిగతులపై సమీక్ష నిర్వహించి, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు స్పష్టమైన సమాచారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రాథమి కంగా ఆర్ఎన్ఆర్ వరి రకానికి తగినంత వెలుతురు, గాలి ప్రసరణ అవసరమని, అయితే హైవేకు ఆనుకుని ఉండటంతో ఆ పరిస్థితులు సరిగా లేకపోవడం ఒక కారణంగా కనిపిస్తోందని తెలిపారు. అదేవిధంగా రాత్రి వేళల్లో జాతీయ రహదారిపై వాహనాల కదలికల కోసం ఏర్పాటు చేసిన అధిక కాంతి లైట్ల ప్రభావం కూడా పంటపై పడుతూ, ఎన్లు రాకపోవడానికి ప్రధాన కారణంగా మారి ఉండవచ్చని ఆయన వివరించారు. ఏదేమైనా, ఇది రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించే అంశమని గుర్తించిన నాగార్జునసాగర్ గారు, శాస్త్రవేత్తలతో కూడిన ప్రత్యేక బృందం మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని రైతులకు భరోసా ఇచ్చారు.

ఈ సమస్యతో నష్టపోయిన రైతుల్లో బడి కాల వాసు, శ్రీపతి శ్రీనివాసులు, దేవత చిన గురవయ్య, గోను నర సింహులు, నెలవల అంతోని మోసెస్, దేవత రమ ణయ్య, బత్తల శివశంకర్, బట్టల శ్రీనివాసులు, నెలవల తిరుపతయ్య తదితరులు ఉన్నారు. గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారులకు వివరించారు. హైవేలకు ఆనుకుని ఉన్న సాగు భూము ల్లో పంటలకు నష్టం వాటిల్లకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# కలెక్టరేట్ వద్ద నిరసన ధర్నాను విజయవంతం చేయండి

**- ఎస్టియుకడప జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర్ రెడ్డి పిలుపు**



**వేంపల్లె – సూర్య వాస్తవం:** ఉద్యోగ ఉపాధ్యాయులకు కూటమి ప్రభుత్వం తన మేనిఫెస్టోలో చేర్చిన ఆర్థిక అంశాల పరిష్కారానికై, 13వ తేదీన శుక్రవారం కడప కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న నిరసన దీక్షలో అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఎస్టియు కడప జిల్లా శాఖ అధ్యక్షుడు సంగమేశ్వర్ రెడ్డి, వేంపల్లి బాలికల ఉన్నంత పాఠశా లలో ఉపాధ్యాయులను ఉద్దేశించి మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సంగమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం 2024లో ఎన్నికల సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయు లకు ఆర్థికపరమైన అంశాలపై హామీ ఇస్తూ, మేనిఫెస్టోలో అనేక అంశాలను చేర్చడం జరిగిందని, అందులో ముఖ్యంగా 12వ పిఆర్సి 2023 జులై నుంచి అమలు కావలసి ఉండగా,ఇప్పటికే 31 నెలలుగా ఆర్థిక ప్రయోజనానికి ఉద్యోగులు నోచుకోలేదని వెంటనే పిఆర్సి కమిషన్ నియమించి 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అలాగే ఒక వైపు ధరలు పెరుగుదల ఆకాశమే హద్దుగా ఉంటే పెరిగిన ధరలకు అనుగుణంగా నాలుగు డీ.ఎ లను ప్రభుత్వం ప్రకటించాల్సి ఉండగా కేవలం ఒకటి మాత్రమే ప్రకటించి చేతులు దులుపుకుందని ఇంకను 30 వేల కోట్లకు పైగా బకాయిలు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉండగా, ఎటువంటి స్పందన లేదని అలాగే నూతన పెన్షన్ విధానాన్ని గ్యారెంటీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మెమో నెంబర్ 57 కనుగుణంగా 2003 డీఎస్సీ వారిని పాత పెన్షన్ లోకి తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రిటైర్డ్ అవుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు పదవి వివరణ ప్రయోజనాలను ఆలస్యం లేకుండా అందించే పరిస్థితులు లేవని మరణించిన ఉద్యోగ ఉపాధ్యాయుల మట్టికచులకు చెల్లించాల్సిన 25 వేల రూపాయలు కూడా సంవత్సర కాలంగా పెండింగ్ లో ఉందని 18 నెలలుగా రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల ఉద్యోగుల గ్రాటిటి 16 లక్షలు చెల్లింపు కూడా పెండింగ్లో ఉందని 2022 నుండి 2024 లోను పెట్టిన సరెండర్ లీవ్ బిల్లులు నేటికీ క్లియర్ కావడంలేదని ఇన్ ఆర్థిక సమస్యలు ఉద్యోగులను ఉపాధ్యా యులను వేధిస్తుంటే ఏ విధంగా ప్రశాంతంగా పనిచేయ గలుగుతారని ఇన్ని ఆర్థికపరమైన అంశాలు పెండింగ్లో ఉండగా ప్రభుత్వం నిర్లిప్తత, నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని అందుకే ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఉద్యమాలను తీవ్రస్థాయిలో నిర్వహిస్తామని అందులో భాగంగా శుక్ర వారం 13వ తేదీన కడప కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న నిరసన దీక్షలో అధిక సంఖ్యలో ఉపా ధ్యాయులు పాల్గొని ప్రభుత్వానికి తమ నిరసన వ్యక్తపరచాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# చంద్రబాబు నాయుడు డైవర్స్ పాలిటిక్స్ చేస్తున్నారు

**- ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలకు మాయ మాటలు చెబుతున్నారు**

**- వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ రెడ్డి**



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** రాజంపేటలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ రెడ్డి మీడియా సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. వైసీపీ హాయంలో సిబిఐ రిపోర్టులో తిరుమల లడ్డులో నెయ్యి కల్తీ జరగలేదని చెప్పినా, ఇంకా ఆరోపణలు చేస్తున్నారు. గత టిడిపి హాయంలోనే తిరుమల లడ్డులో నెయ్యి కల్తీ జరిగింది ఇది అక్షర సత్యం తను చేసిన తప్పును కప్పిపుచ్చుకు నేందుకు మాపై నిందారోపణలు చేయడం చాలా దుర్మార్గమైన చర్య. లడ్డులో నెయ్యి కల్తీ జరిగి ఉంటే సుప్రీం కోర్టుకు ఎందుకు వెళతారు. నాటి టిటిడి చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి ఇలాంటి ఆరోపణలపై స్వయంగా సుప్రీంకోర్టు చంద్రబాబు నాయుడును మంద లించింది. అయినా వెనక్కు తగ్గని కూటమి నేతలు అయినా కూడా సిగ్గు ఎగ్గు లేకుండా మాపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు కూటమి నాయకులు. దీనిపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారు, వైసీపీ శ్రేణులు ఖండిస్తున్నారు. తప్పుడు ఆరోపణ చేస్తున్న చంద్రబాబు నాయుడును వెంకటేశ్వర స్వామి క్షమించడు, ఎప్పటికైనా శిక్షించే తీరుతాడు...

# ప్రజలకు నిరంతర సేవలు అందించడమే ప్రజా ప్రతినిధుల విధి

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**- సచివాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి**





**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం:** సచివాలయం లోని ఛాంబర్లో రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఇంటర్ బోర్డ్ కార్యదర్శిని కలిసిన ఓతూర్ రసూల్



**పులివెందుల – సూర్య వాస్తవం:** తాడేపల్లిలో రాష్ట్ర ఇంటర్ బోర్డ్ ఆఫీసులో ఇంటర్ బోర్డు కార్యదర్శి రంజిత్ భాషను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలవాలతో సత్కరించిన పులివెందుల వైసీపీ నాయకుడు దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓతురు రసూల్ సాహెబ్ ఆయనకు నూర్ భాషా సంఘం గురించి చర్చించారు. అలాగే ఈ కార్యక్రమంలో నూరుబాష, సంఘ నాయకులు కాసింబి, చిన్న, మస్తాన్, హుస్సేన్ తదితరులు కలిశారు.

# అనంతపురం గంగమ్మ ఆలయం హుండీ ఆదాయం రూ.5,28,846



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** అనంతపురం గంగమ్మ ఆలయం హుండీ మంగళవారం దేవాలయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో లెక్కింపు నిర్వహించారు. జూన్ 25 నుంచి ఫిబ్రవరి నెల వరకు రూ. 5,28,846లు ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉండి లెక్కింపు నిర్వహించారు. వచ్చిన ఆదాయాన్ని బ్యాంకులో జమ చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాఖ అధికారి కడప డివిజన్ శివయ్య, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు రెడ్డి శేఖర్, రామచంద్ర బ్యాంకు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల జీవితాలను ఉన్నతంగా

# తీర్చిన సంస్థ తరలిపోతే ఎవరికి నష్టం

**అనంతపురం – సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా పేరెత్తగానే గుర్తుకొచ్చేది కరువు, క్షామం, పేదరికం. గత యాభై సంవత్సరాలుగా జిల్లాలో కరువు నివా రణ, సుస్థిరత, మానవ హక్కులు, గ్రామీణ జీవన ప్రమాణాలు, విద్య, వైద్యం, నీటి నిల్వలు, ఇంకుడు గుంతలు, చెక్ డ్యాంలు, కట్టకాలువలు, వలసల నివారణ, ఇంధన పొదుపు, సాంప్రదాయేతర ఇంధన వనరుల పెంపకం, ఆహారం, సేంద్రియ వ్యవసాయం, సుస్థిర వ్యవసాయం, ఉపాధి కల్పన, మాత శిశు సంరక్షణ, పర్యావరణం, లైంగిక హింసలు, గృహ హింస, ఎయిడ్స్ ప్రాణాంతక వ్యాధిగ్రస్తుల సంరక్షణ, గిట్టుబాటు ధరలు, మార్కెటింగ్ సౌకర్యం, పొదుపు సంఘాలు, బాలల సంఘాలు, మహిళా సంఘాలు, ఇలా అన్ని కార్యక్రమాల్లోనూ అభివృద్ధి వైపు ఉత్తమ పౌర సమాజం లక్ష్యంగా పనిచేస్తున్న స్వచ్ఛంధ సంస్థల పనితీరు శ్లాఘించతగ్గది. ప్రజల జీవన ప్రమా ణాలు పెంచడంలో ప్రభుత్వం ఎంత మేరకు కృషి చేసిందో స్వచ్ఛంధ సంస్థలు అంతకు మించి పనిచేశాయి. గత యాభై సంవత్సరాలుగా ప్రజలకు చేస్తున్న కృషిని ఎవ్వరూ కాదనలేరు. కరువు పీడిత రాయలసీమ ప్రాంతంలో, తెలంగాణ లోని ఆరు జిల్లాల్లో సేవలందిస్తున్న 55 ఏళ్ల చరిత్ర కలిగిన రూరల్ డెవెలప్మెంట్ ట్రస్ట్ సేవలకు కేంద్ర ప్రభుత్వం మంగళం పాడింది. ఆ సంస్థకు సంబంధించిన నిధుల వినియోగానికి అవసరమైన ఫారిన్ కంట్రి బ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద అనుమతులు పునరుద్ధరణ నిలిపివేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫలితంగా ఆర్డీటీ సంస్థ సేవలు నిలిపివేశారు. గత కొంత కాలంగా విదేశీ నిధులతో నడుస్తున్న స్వచ్ఛంద సంస్థల పై బీజేపీ ప్రభుత్వం కత్తి కట్టిందన్న ఆరోపణలున్నాయి. గత సంవత్సరం నుంచి విదేశీ సంస్థలపై నిషేధం విధించింది. దీని మూలంగా ఆర్డీటీకి విరాళంగా వస్తున్న నిధులు పూర్తిగా నిలిచిపోయాయి. ఇప్పుడు లైసెన్స్ పునరు ద్ధరణ ఆపివేయడంతో నిధుల వినియోగంపై ప్రభావం పడింది. ఏడాదికి సగటున 500 కోట్లకు పైగా బడ్జెట్ ఉండేది.

గత ఏడాది నుంచి వచ్చిన విరాళాల పై కేంద్రం నిషేధం విధించడంతో ఆర్డీటీ కీలక విభాగాల్లో విద్య, ఆరోగ్యం, మహిళా సాధి కారత, పర్యావరణం, పొదుపు సంఘాలు, గ్రామీణ క్రీడలు, పారా ఒలింపిక్స్, దివ్యంగా సేవలు, ఉపాధికి ఊతమిచ్చేలా ట్రైనింగ్ ప్రోగ్రాం, స్కాలర్షిప్ అన్నీ నిలి పివేయబడ్డాయి. అనంతపురం జిల్లాలో ప్రతి గ్రామంలో ఆర్డీటీ సేవలు వినియోగించుకోని ప్రజలు ఉండరు. కరోనా సమయంలో ఎందరో పేద ప్రజలకు ఆయువు పోసింది బత్తలపల్లి ఆస్పత్రి. దేశంలో టాప్ 10 ఎన్జీవోలలో ఆర్డీటీ ఒకటి, విదేశీ విరాళాల నియంత్రణ చట్టం కింద పునరుద్ధరణ కాక నిధులు నిలిపివేశారు. . ఇది ప్రతి సంవత్సరం 8.5 లక్షల మంది రోగులకు విస్తరించే రూ.300 కోట్లకు పైగా విలువైన వైద్య సేవలు నిలిచి పోయాయి. అందులో పనిచేసే 3,000 మంది సిబ్బంది నిరుద్యోగులుగా మారతారు.



యువత ఆర్డీటీ –ప్రాయోజిత అనంత గ్రామీణ క్రీడా గ్రామం నుండి వారి స్పాన్సర్షిప్‌ను కోల్పోతారు. ఆర్డీటీ వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెర్రర్, స్పెయిన్ నుంచి అనంతపురంకు వలస వచ్చారు. ఆయన 1969లో లాభాపేక్షలేని సంస్థను ప్రారంభించారు, అది మతపరమైన, రాజకీయపరమైనది కాదు. ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా 3,500 గ్రామాల్లో పనిచేస్తుంది, ఆర్థికంగా బలహీన వర్గాల నుండి 4.5 లక్షలకు పైగా ప్రజలు సేవలందు కుంటున్నారు. ఇది విద్య, మహిళా సాధికారత, సమ్మిళిత అభివృద్ధి, సమాజ ఆరోగ్య అభివృద్ధి కోసం క్రీడలను నిర్వహిస్తుంది. ఇరవై సంవత్సరాలకు పైగా 611 పడకలతో మూడు ఆసుపత్రులను నిర్వహిస్తోంది, ఇది ఏటా 8.5 లక్షల మంది అవుట్ పేషెంట్లు 60,000 మంది ఇన్ పేషెంట్లకు చికిత్స చేస్తారు. కోవిడ్ మహమ్మారి సమయంలో, ట్రస్ట్ 300 పడకలతో ఉన్న బత్తలపల్లి ఆస్పత్రి కరోనా వైరస్ ఆసుపత్రిగా మార్చింది, ఇది 10,000 మంది రోగులకు చికిత్స చేసింది. ఆర్డీటీ 264 మంది విద్యార్థులతో మూడు ఇన్ క్లూజివ్ రెసిడెన్షియల్ ప్రాథమిక పాఠశాలలు 466 మంది విద్యార్థులతో రెండు ఇన్‌క్లూజివ్ ఉన్నత పాఠశాలలను నడుపుతోంది. జిల్లా నుండి జాతీయ అంతర్జాతీయ స్థాయి వరకు అన్ని ప్రభుత్వ సంస్థల మన్నన పొందింది. అనంతపురం, కర్నూలు, తెలం గాణలోని వెనుకబడిన ప్రాంతాల్లో కూడా సామాజిక సంక్షేమ ప్రాజెక్టుల అమలు కోసం విదేశీ నిధుల ఉచిత ప్రవాహాన్ని సులభతరం చేస్తుంది. దశాబ్దాలుగా ప్రజలకు సేవ చేస్తున్న ఆర్డీటీని రక్షించడానికి రాజకీయ పార్టీలు పూర్తిగా విఫల మయ్యాయి. సేవ్ ఆర్డీటీ అని గజానికి ఒక గోడ రాతలు రాసిన వారు చేసేదేమి లేక నిస్సహాయ స్థితిలో ఉన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ ఆర్డీటీ కార్యాలయాన్ని సందర్శించిన, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్డీటీ సేవలను మరింత విస్తరించాలని ప్రతి పాదించారు.

యువతకు ఉపాధి కల్పించడానికి ఉపాధి, మహిళా సాధికారత మరియు నైపుణ్య శిక్షణలో మద్దతు ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు. ఇప్పుడు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. గ్రామీణ క్రీడ లకు పెద్ద ఎత్తున ప్రోత్సహించిన సంస్థలలో ఆర్డీటీ అగ్రగామిగా ఉంది. ప్యారా ఒలంపిక్స్ లో బుద్ధి మాంద్యం పిల్లలు చేయూతనిచ్చి ప్రపంచ స్థాయిలో ఫలితాలు రాబట్టిన సంస్థ నేడు ప్రయివేటు పరం అవుతుంటే చూస్తూ ఊరుకు న్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని ఆర్డీటీ తరలి పోకుండా జాగ్రత్త పడాలని రామన్ మెగసెసె అవార్డు గ్రహీత సందీప్ పాండే, కాంగ్రెస్ సేవాదళ్ కన్వీనర్ జీడి నటేష్ కుమార్, మహేష్ కుమార్, ధర్మవరం ఇన్‌చార్జి వై.నరేష్ తదితరులు డిమాండ్ చేశారు.

## కరుణతో భారత గ్రామీణ మానసిక

# ఆరోగ్య లోటును పూడుస్తున్న మనోబంధు

**అనంతపురం – సూర్య వాస్తవం:** భారత గ్రామీణ ప్రాంతాల్లో వరదలు, తుఫానులు లేదా అకస్మాత్తుగా ఎదురయ్యే ఆర్థిక సంక్షోభాలు సంభవించినప్పుడు, నష్టం కేవలం కూలిన ఇళ్లు లేదా కోల్పోయిన ఉపాధులకే పరిమితం కాదు. ఆందోళన, దుఃఖం, మానసిక గాయం, డిప్రెషన్ వంటి కనపడని గాయాలు భౌతిక పునర్నిర్మాణం పూర్తైన తర్వాత కూడా చాలా కాలం కొనసాగుతాయని మానసిక ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సేవలకు ప్రాప్యత, విపత్తులు, అత్యవసర పరిస్థితులు అనే అంశంతో నిర్వహించిన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా, ప్రజారోగ్య నిపుణులు ఒక విషయం స్పష్టం చేశారు,సంక్షోభ సమయాల్లో మానసిక ఆరోగ్య సహాయం విలాసం కాదు, అది తప్పనిసరి అవసరం, ముఖ్యంగా గ్రామీణ సేవలు అందని ప్రాంతాల్లో ఇది అవసరం. "సంక్షోభ సమయంలో మానసిక ఆరోగ్య సహాయం ఆహారం, నీరు, ఆశ్రయం లాంటిదే ముఖ్య మైనది," అని ప్రకృతి వైద్యురాలు, ప్రజారోగ్య సలహా దారు డా. అఖిల మిత్ర అన్నారు. "విపత్తు ఒక గ్రామాన్ని తాకినప్పుడు ఇళ్లు మాత్రమే కూలవు, ప్రజల మనసుల్లోనూ ఒక మౌన తుఫాను మొదలవుతుంది. గ్రామీణ భారతదేశంలో చికిత్స ఆసుపత్రులతో కాదు, మనుషుల మధ్య అనుబంధంతో ప్రారంభమవుతుంది. క్షేత్రస్థాయిలో మనోబంధు సేవలు, మనోబంధు పునరావాస ఫౌండేషన్ గత పదేళ్లకు పైగా ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ నగరంలో వీధుల్లో తిరు గుతున్న, గృహ రహిత మానసిక రోగుల పునరావాసం కోసం నిరంతరం పనిచేస్తోంది. తన సేవలను తెలంగాణ రాష్ట్రానికి విస్తరించాలనే లక్ష్యంతో, ఇటీవల బేగం పేటలోని జీవన్ జ్యోతి రిట్రీట్‌లో సమీక్షా సమావేశం, అనంతరం ఐఏఎస్ ఇన్‌స్టిట్యూట్‌లో కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశాల్లో మాజీ డీజీపీ అంజనేయ రెడ్డి, మాజీ డైరెక్టర్ జనరల్ డి. చక్రపాణి, ప్రొఫెసర్ గీర్వాణి, పద్మశ్రీ డా. ఇంద్ల రామసుబ్బారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం. సురేష్ బాబు, ప్రొఫెసర్ హరగోపాల్, కృష్ణ, నాగేంద్ర, మనోబంధు ట్రస్టీ భూపతిరాజు రామకృష్ణం రాజు, అలాగే పలు ఎన్‌జీవోలు పాల్గొన్నారు.గ్రామీణ భారతంలో మానసిక ఆరోగ్య సేవలకు అడ్డంకులు. గ్రామీణ భారతదేశంలో మానసిక ఆరోగ్య సేవలకు ప్రాప్యత ఇంకా తీవ్రమైన పరిమితుల్లోనే ఉంది. మానసిక వైద్య సేవలు ప్రధానంగా జిల్లా కేంద్ర ఆసుపత్రులకే పరిమితం కావడం, అవి గ్రామాలకు గంటల దూరంలో ఉండటం సాధారణం. రవాణా సమస్యలు, ఆసుపత్రులపై అధిక భారం, అలాగే మానసిక వ్యాధులపై ఉన్న సామాజిక ముద్ర కుటుంబాలను సకాలంలో సహాయం పొందకుండా అడ్డుకుంటున్నాయి. సేవలు ఉన్న చోట కూడా, స్థానిక సంస్కృతి, భాషకు అనుగుణమైన చికిత్స లేకపోవడం వల్ల అనేక మంది చికిత్సకు దూరంగా మిగిలిపోతున్నారు. ఫలితంగా, మానసిక క్షోభను మొదట గుర్తించే వారు నిపుణులు కాకుండా ఇతరులే అవుతున్నారు. చాలా గ్రామాల్లో బాధను మొదట గుర్తించే వారు పొరుగువారు, ఉపాధ్యాయులు లేదా ఆశా కార్యకర్తలే," అని డా. అఖిల మిత్రా తెలిపారు. ఈ నమ్మకమైన వ్యక్తులే సమర్థవంతమైన మానసిక ఆరోగ్య భద్రతా వలయానికి పునాది.



అత్యంత ప్రమాద కరం ఏమిటంటే, సహాయం కోరడానికే ప్రజలను ఇది అడ్డుకుంటుంది దీంతో చికిత్స ఫలితాలు మరింత దిగ జారుతాయి. కుల, లింగ లేదా జాతి వివక్షను ఎదుర్కొనే విధంగానే ముద్రను తొలగించడం కూడా దీర్ఘకాలిక ప్రక్రియ అని ఆమె పేర్కొన్నారు. "పురోగతి నెమ్మదిగా ఉంటుంది, కానీ రోగులు, కుటుంబాలు, సమాజం అంగీకరించడమే కోలుకునే మార్గానికి పునాది."

**మానవీయమైన, విస్తరించదగిన నమూనా**

మానసిక వ్యాధులతో బాధపడుతున్న గృహరహితుల దుస్థితిని ఎదుర్కొనే లక్ష్యంతో స్థాపించబడిన మనో బంధు పునరావాస ఫౌండేషన్, వీధుల్లో ఉన్న నిరాశ్ర యులను రక్షించి, ఆశ్రయం, ఆహారం, మానసిక వైద్యం అందించి, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ అంతటా వారి కుటుంబాలతో మళ్లీ కలిపిస్తోంది. ఈ సేవలన్నీ పూర్తిగా ఉచితం. మానసిక వ్యాధులు అత్యంత సామ ర్థ్యం ఉన్న వ్యక్తులనూ అమానుష పరిస్థితులకు నెట్టివేస్తాయని డా. ఎం. సురేష్ బాబు అన్నారు. మా పని గౌరవాన్ని తిరిగి అందించడమే. ఫౌండేషన్ ఇప్పటి వరకు వందలాది కుటుంబ పునర్మిళనాలను విజయ వంతంగా నిర్వహించింది. ప్రభుత్వం, పౌర సమాజం, కమ్యూనిటీ నెట్‌వర్క్‌ల భాగస్వామ్యంతో దేశవ్యాప్తంగా అమలు చేయదగిన నమూనాగా దీనిని నిపుణులు భావి స్తున్నారు. వాతా వరణ మార్పుల వల్ల వచ్చే విపత్తులు ఆర్థిక అస్థిరతలు పెరుగుతున్న నేపథ్యంలో, భారతదేశ మానసిక ఆరోగ్య ప్రతిస్పందన ఆసుపత్రులకే పరిమితం కాకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బలమైన సమాజాలే ప్రాణాలను కాపాడతాయి, అని డా. మిత్రా అన్నారు. గ్రామీణ భారతదేశంలో అను రాగం, కరుణ, సామూహిక సంరక్షణలే అత్యంత శక్తివంతమైన ఔషధాలు.



## కొరియాలో విద్యా, ఉద్యోగ అవకాశాలపై ట్రిబుల్ ఐటీలో అవగాహన సదస్సు



**వేంపల్లె – సూర్య వాస్తవం:** ఆర్కే వ్యాలీ ఇంజినీరింగ్ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అవగాహన కల్పించేందుకు, ఉన్నత విద్య మరియు పోటీ పరీక్షల విభాగపు అధికారి డాక్టర్. డి.కోనప్ప ఆధ్వర్యంలో మంగళవారం ఇంజినీరింగ్ పట్టభద్రులకు దక్షిణ కొరియాలో ఉన్న కెరీర్ అవకాశాలు అనే అంశంపై ఒక ప్రత్యేక అతిథి ఉపన్యాసం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి దక్షిణ కొరియా, జింజు లోని గ్యాంగ్సాంగ్ నేషనల్ యూనివర్సిటీకి చెందిన మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. ఎన్. సుబ్బా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఇంజినీరింగ్ పట్టభద్రులకు దక్షిణ కొరియాలో ఉన్న కెరీర్ అవకాశాలు అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి విస్తృతంగా మాట్లాడారు. దక్షిణ కొరియాలో ఉన్న ప్రముఖ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, ఇండస్ట్రీ--అకాడమిక్ సహకారాలు, అలాగే ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. ఇంజినీరింగ్ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవసరమైన అర్హతలు, స్కాలర్షిప్ అవకాశాలు, రీసెర్చ్ ఫెలోషిప్లు, ఇండస్ట్రీలో ఇంటర్న్‌షిప్ల ప్రాముఖ్యతను డా.సుబ్బా రెడ్డి వివరించారు. ముఖ్యంగా మెటీరియల్స్, మాన్యుఫాక్చరింగ్, సెమీకండక్టర్, ఆటోమొబైల్, అడ్వాన్స్డ్ టెక్నాలజీ రంగాల్లో దక్షిణ కొరియాలో ఉన్న విస్తృత అవకాశాలపై ఆయన దృష్టి సారించారు.

ఈ ఉపన్యాసం విద్యార్థుల్లో గ్లోబల్ కెరీర్ లక్ష్యాలపై అవగాహన పెంచడమే కాకుండా, భవిష్యత్తులో విదేశీ విద్యా మరియు ఉద్యోగ అవకాశాల వైపు ముందడుగు వేయడానికి ప్రోత్సాహకంగా ఉంటుందని ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కుమారస్వామి గుప్తా తెలిపారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు డా. సుబ్బా రెడ్డి సమగ్ర సమాధానాలు అందించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో హయ్యర్ ఎడ్యుకేషన్, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ సెల్ కీలక పాత్ర పోషించిందని పరిపాలన అధికారి డా. పెనుకొండ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రిబుల్ ఐటీ అకడమిక్ డీన్ రమేష్, కైలాష్ దండూకర్, ఫైనాన్స్ అధికారి డా. జి. రమేష్, యంయంఈ విభాగాధిపతి డా. ఎస్.ఎం. జిలాని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఫిల్మ్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు హాజరయ్యారు.

## ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు

### – మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ ఏఎస్ బాలసుబ్రమణ్యం



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ ఏఎస్ బాలసుబ్రమణ్యం అన్నారు. మంగళవారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో మంచి ఫలితాలు సాధించిన వారికి మానవతా తరపున ప్రశంసా పత్రం నగదు బహుమతులు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఏఎస్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని తల్లిదండ్రులు దైవం రూపంలో ఈ భూమి మీద అవతరించారని ఆయన తెలియజేశారు. మంచి విద్యను అభ్యసించి ఉజ్వల భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు. దేశాయి మార్కా రెడ్డి గారు అందజేసిన విద్యార్థి మంచి భవిష్యత్తు దీక్ష ప్రవర్తన నియమావళి కరపత్రాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, మానవతా మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, కన్వీనర్ శివయ్య, పకీరయ్య, ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతర పోస్టర్లను మంత్రి మేనల్లుడు మౌర్య రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** ఈనెల 17 18 19 తేదీలలో జరగబోవు గంగమ్మ జాతర పోస్టర్లను మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు రాయచోటి టిడిపి యువజన నాయకుడు మౌర్యా రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని గట్టి పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. 500 మంది పైగా పోలీసులను జాతరకు ఇవ్వాలని డిఎస్పీనీ కూడా కోరామని అంతేకాకుండా ప్రశాంతంగా జాతర జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి సీఐ కృష్ణంరాజు నాయక్ ఎస్ఐ గుర్రంకొండ శోభ ముని రమణ కావలి ఆంజనేయులు అర్చకులు రామచంద్రా,రెడ్డి శేఖరు తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేట-సూళ్లూరుపేట అభివృద్ధికి కూటమి ప్రభుత్వం దూకుడు

- మౌలిక వసతుల పునర్నిర్మాణానికి తుడా కార్యాచరణ ప్రారంభం
- నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా తుడా
- అభివృద్ధి అజెండాతో నాయుడుపేటలో కూటమి నేతల క్షేత్రస్థాయి పరిశీలన
- నాయుడుపేటపై ప్రత్యేక దృష్టి... తుడా నిధులతో కొత్త ఊపిరి
- వాగ్దానాలకే పరిమితం కాదు... పనులకే ప్రాధాన్యం: కూటమి ప్రభుత్వం.
- ప్రజా సమస్యలపై నేరుగా స్పందించిన తుడా ఛైర్మన్
- ప్రజల మాటే ప్రభుత్వ విధానం: ఎమ్మెల్యే విజయశ్రీ





**నాయుడుపేట - సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా లోని నాయుడుపేట, సూళ్లూరుపేట మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో దూకుడు చర్యలకు శ్రీకారం చుట్టింది. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్పష్టం చేశారు. మంగళవారం నాయుడుపేట పట్టణంలో విస్తృతంగా పర్యటించిన వారు, మౌలిక వసతుల లోపాలపై ప్రత్యక్షంగా పరిశీలించి, తక్షణమే అభివృద్ధి పనులు ప్రారంభించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రాజగోపాల్‌పురం, తుమ్మూరు, శ్రీరామ నగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు, సిమెంట్ రోడ్ల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తుడా ఛైర్మన్, గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన మౌలిక వసతులను పునరుద్ధరించడమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యమని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమగ్ర అభివృద్ధి జరిగేలా తుడా నిధులను పూర్తిస్థాయిలో వినియోగిస్తామని ప్రకటించారు.

నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా, చెత్త నుంచి సంపద సృష్టించే విధానాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. పరిశుభ్రమైన పట్టణమే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొంటూ, ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ నాయుడుపేట లక్ష్యాన్ని సాధిస్తామని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను నేరుగా స్వీకరించి, సమస్యల పరిష్కారంలో అలసత్వం ఉండబోదని స్పష్టం చేశారు. అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా నాయుడుపేట మండలం మేనకూరు పంచాయతీ పరిధిలోని చలివేంద్ర గ్రామం వద్ద ఏర్పాటు కానున్న తుడా లేఅవుట్‌ను పరిశీలించిన తుడా ఛైర్మన్, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రణాళికలను తక్షణమే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మేనకూరు, గ్రద్దగుంట, తిమ్మాజీ కండ్రిగ పంచాయతీలకు సంబంధించిన సుమారు 100 ఎకరాల్లో లేఅవుట్ అభివృద్ధి చేపట్టడం ద్వారా ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు. భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేసి, ప్రజలకు అనుకూలంగా లేఅవుట్ రూపకల్పన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, నాయుడుపేట ఏఎంసీ ఛైర్మన్, సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి ఉయ్యాల ప్రవీణ్, కూటమి పార్టీ నాయకులు, తెలుగు మహిళ నాయకులు, జనసేన నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## నింగి నుంచి పోలీసుల నిఘా

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు... అనంతపురం రూరల్ పోలీసులు మంగళవారం నాడు డ్రోన్లు ఎగురవేశారు. పివికెకె సమీప కాలనీలు, కొడిమి, రాచానపల్లి, సిండికేట్ నగర్, తదితర ప్రాంతాలలో నేరాలకు తావు లేకుండా పోలీసులు డ్రోన్లతో నిఘా వేశారు. ఆయా ప్రాంతాలలో ... ఓపెన్ డ్రింకింగు, పేకాట, గంజాయి సేవించడం, ఈవ్ టీజింగ్, తదితర నేరాలు జరుగకుండా ముందుగా గుర్తించి, డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేశారు.

# లక్ష ఎకరాలుకు సాగునీరు అందించాలి

## - సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్




**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** హంద్రీనీవా ప్రధాన కాలువ క్రింద ఉన్న పందికోన, కృష్ణగిరి రిజర్వాయర్లు కుడి, ఎడమ కాలువలు స్థిరకరణ పనులు, పంట కాలు వలు నిర్మాణం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ లో నిధులు కేటాయించి జిల్లాలో లక్ష ఎకరాలకు సాగు నీరు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గిడ్డయ్య డిమాండ్ చేసారు. మంగళవారం కర్నూలు జిల్లా పత్తికొండ లో సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక నాలుగు స్తంబాలు దగ్గర ప్రధాన రహదారిలో ధర్నా కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరైన బి.గిడ్డయ్య మాట్లాడుతూ పందికోన, కృష్ణగిరి దగ్గర రిజర్వాయర్లు క్రింద ఉన్న కుడి, ఎడమ కాలువ స్థిరకరణ పనులు చేపట్టి పూర్తి చేయాలనీ అయన కోరారు. ఈ పనులు పూర్తి చేసేదానికోసం రెండు వందల యాభై కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అప్పటి జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వనికి నివేదిక పంపారాని గుర్తు చేసారు. ఆ నివేదికను జలవనరులు ధ్వారా పంపాలని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు పంపిందని చెప్పారు. జలవనరుల శాఖ వారు తిరిగి అ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం కు పంపించిందని చెప్పారు. జలవనరులు శాఖ వారు పంపించిన నివేదికను కూడా రాష్ట ప్రభుత్వం వెనక్కు పంపించిందని ఆందోళన వ్యక్తం చేసారు. రాష్ట ప్రభుత్వంకు చేయాలనే శిత్త శుద్ధి ఉంటే ఎలాంటి నివేదికలు అవసరం లేదని గుర్తు చేసారు.ప్రధాన మంత్రి కర్నూలు జిల్లా పర్యటన వచ్చిన ప్పుడు జి. ఎస్. టి. సంబరాలు పేరుతో 4 వందల కోట్ల రూపాయలు ప్రజా ధనం ఖర్చు చేసారని తెలిపారు. ఇలా అనవసరం అయిన వాటికీ ప్రజా ధనాన్ని వృధాగా ఖర్చు చేస్తున్నారని చేప్పారు. పత్తికొండ ఎంఎల్ఎ. కె. ఇ. శ్యామ్ కుమార్ రేపటి నుంచి జరగబోయే అసెంబ్లీ సమావేశల్లో కుడి, ఎడమ కాలువలు స్థిరకరణ పనులకు నిధులు కేటాయించాలని మాట్లాడాలని కోరారు. గతంలో 68 చెరువులు కు హంద్రీనీవా కాలువ ధ్వారా నీళ్లు నింపుతామని చెప్పారని ఎ ఒక్క చెరువు నిండలేదని చెప్పారు.ఈ విషయాలు పైన పత్తికొండ ఎం ఎల్. ఎ. కె.ఇ. శ్యామ్ కుమార్ అసెంబ్లీ లో మాట్లాడాలని కోరారు.

పత్తికొండ ప్రాంతం గత అనేక సంవత్సరాలనుండి వర్షాలు రాక, వచ్చిన అరకొర వర్షాలుకే రైతులు విత్తనాలు వేసి మొలకలు దశలోనే ఎండిపోతు తీవ్రంగా నష్టపోతు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయం అందరికి తెలిసిన విషయమే అన్నారు. గత 40 సంవత్సరాలనుండి కృష్ణ జాలాలు రాయలసీమకు మల్లించాలని అందులో పత్తికొండ ప్రాంతానికి సాగునీరు, త్రాగునీరు అందించాలని సీపీఐ పార్టీ అనేక పోరాటాలు చేసిన ఫలితంగానే హంద్రీనీవా ప్రాజెక్టు పంది కోన, కృష్ణగిరి ల దగ్గర రిజర్వాయర్లు నిర్మాణం జరిగిందన్నారు. ప్రస్తుతం మనకళ్ళముందే హంద్రీనీవా కాలువ నిండుగా పరుచున్నప్పటికి, పాలకుల నిర్లక్ష్యం కారణంగా పంటపొలాలు కు నీళ్లు ఇవ్వలేని పరిస్థితి దాపూరించింది ఈ రిజర్వాయర్లు నుండి కుడి, ఎడమ కాలువలు ధ్వారా లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వాలసి ఉందన్నారు. కుడి, ఎడమ కాలువలు స్టిరికరణ పనులు, పంట కాలువలు పూర్తి చేయుటకు రేపుటి నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ లో నిధులు కేటాయించి జిల్లాలో లక్ష ఎకరాలుకు సాగునీరు అందించాలని కోరారు. ఎడమ కాలువ పనులు అర్ధంతరంగా నిలిచి పోవడంతో కాలువకు నీళ్లు ఇవ్వని కారణంగా దూదేకొండ, కోతిరాళ్ల, కనకదిన్నె, ఆర్. మండగిరి, జె. అగ్రహారం, పత్తికొండ, చిన్నహుల్తీ, జూటూరు, ముత్తుకూరు రైతులకు అన్యాయం జరుగుతుంద న్నారు. అలాగే ఎడమ కాలువను పొడిగించడం ద్వారా హోసూరు, పెద్దహుల్తీ, అటికెలాగుండు, బిల్లే కల్లు, పుప్పాల దొడ్డి, కైరూప్పల మీదుగా వెంగాళాయాదొడ్డి చెరువు వరకు పొడిగించే దానికి అవకాశం ఉందని ఆ శాఖ ఇంజనీర్లు చెపుతు న్నారని తెలిపారు. పంది కోన, కృష్ణగిరి రిజర్వాయర్లు క్రింద అసంపూర్తిగా ఉన్న కుడి, ఎడమ కాలువ స్థిరకరణ పనులు పూర్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయించి జిల్లాలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. సీపీఐ పట్టణ కార్యదర్శి ఎన్. రామాంజినేయులు అధ్యక్షుతన జరిగిన ఈ కార్యక్రమం లో పత్తికొండ మండల సీపీఐ కార్యదర్శి యు. కారుమంచి, రైతు సంఘం నియోజకవర్గం కార్యదర్శి బి. సురేంద్ర కుమార్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఎం. కారన్న, ఎన్. కృష్ణయ్య, కె. పెద్ద ఈరన్న, ఈ. గిడ్డయ్య గౌడ్, జి. నెట్టేకాంటయ్య, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి రంగన్న రైతు సంఘం మండల అధ్యక్షులు, కార్యదర్శి సిద్దేశ్వర, పెద్ద ముని,పార్టీ ప్రజా సంఘాల నాయకులు మాదన్న, జె. ఖాసీం, వి. రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్‌డిఓ కార్యాలయం అధికారికి మెమోరాండం సమర్పించారు.

## ఘనంగా ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి తిరుణాల సందర్భంగా పత్తికొండ గ్రామంలో నిర్వహించిన ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ మంగళవారం నాటితో విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే కె.ఈ. శ్యాం కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వాలీబాల్ టోర్నమెంట్ ఈ నెల 7వ తారీఖు నుండి 9వ తారీఖు వరకు పత్తికొండలోని సొసైటీ బ్యాంక్ మైదానంలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుండి మొత్తం 40 జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి. టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే శ్యాం కుమార్ ప్రారంభించగా..అనంతరం ఉత్సాహభరితమైన పోటీలు కొనసాగాయి. 9వ తారీఖున ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు శుభాకాంక్షల తెలియజేశారు. సాంబశివ రెడ్డి, ప్రమోద్ కుమార్ రెడ్డి, బత్తిన లోకనాథ్, ఎమ్మెల్యే పి.ఏ హరినాథ్, కోడుమూరు సీ.ఐ తబరేజ్, ముత్తుకూరు గోవిందు, చెక్క గోపాల్,చింతకాయల శ్రీకాంత్, పవన్,అలాగే ఫిజికల్ ఎడ్యుకేషన్ జిల్లా కార్యదర్శి చందు నాయక్, పి.డీలు పాండు విష్ణువర్ధన్ రెడ్డి, మధు, వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొంది స్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు మరింతగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజర్లు శీను, అంబోజి రావు, వీరేష్ ,మహమ్మద్, వెంకటేశ్వర్లు ను అతిథులు అభినందించారు. పోటీలను స్టేట్ రిఫరీ రాంబాబు,ఇస్ పెంటి రామాంజనేయులు, లక్ష్మణ్, పర్యవేక్షించగా, కేవీకే స్టేడియం వాలీబాల్ కోచ్ ధనుంజయ్ మరియు పి.డి లు కార్యక్రమంలో పాల్గొన్నారు.టోర్నమెంట్ ఫలితాల్లో మొదటి బహుమతి - తమిళనాడు టీం, రెండవ బహుమతి - గంగావతి (కర్ణాటక) టీం, మూడవ బహుమతి - మస్తాన్ సిక్సర్స్, పత్తికొండ, నాలుగవ బహుమతి - కర్నూల్ తాండ్రపాడు టీం పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, ప్రేక్షకులు హాజరై ఈ వాలీబాల్ టోర్నమెంట్లను విజయవంతం చేశారు.

## మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి మండలంలో కలెక్టర్ ఆనంద్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. రజాపురం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి రిజిస్టర్లు పరిశీలించారు. తక్కువ బరువు ఉన్న పిల్లల వివరాలు తెలుసుకొని, వారి ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు పౌష్టికాహారంపై సూచనలు చేశారు. అనంతరం గుత్తి జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించి, పదో తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళిక అమలుపై ఆరా తీశారు.



## శ్రీపురం గ్రామంలో వివాహానికి హాజరైన గుంతకల్ మాజీ ఎమ్మెల్యే

**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి మండలం శ్రీపురం (కొజ్జేపల్లి) గ్రామపంచాయతీలో కుందనపు నారాయణ కుమారుడి వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామి రెడ్డి గ్రామానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యేకి కుందనపు ఫ్యామిలీ ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని, కార్యకర్తలను కలిసి వారితో మాట్లాడి ధైర్యంగా ఉండాలని చెప్పారు. వివాహానికి ముఖ్య అతిథులుగా మాజీ కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మల్లయ్య యాదవ్, శ్రీపురం వైఎస్ఆర్సిపి నాయకులు అందరూ ఈ వివాహానికి హాజరయ్యారు.

# ఘనంగా బీటెక్ రవి జన్మదిన వేడుకలు




**వేంపల్లె - సూర్య వాస్తవం :** పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి జన్మదిన వేడుకలు వేంపల్లె పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద అత్యంత వైభవంగా జరిగాయి. పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ఆధ్వర్యంలో వేంపల్లె కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు మితా యిలు తినిపించుకున్నారు. బీటెక్ రవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భం గా మారెడ్డి లతా రెడ్డి, నాయకులు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ ప్రజల గొంతుకగా, నిరంతరం కార్యకర్తలకు అండగా నిలుస్తున్న బీటెక్ రవినాయకత్వం మనకు ఎంతో అవ సరం. ఆయన పుట్టినరోజు వేడుకలను ఇలా కార్యకర్తల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. కూటమిని మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ఆయన అడుగుజాడల్లో నడుస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డితో పాటు, వేంపల్లె కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

**అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో....**



పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పుట్టిన రోజు సందర్భంగా రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి మరియు ఆయన కుమారుడు మండల టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి ల ఆధ్వర్యంలో అనాథ వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి బీటెక్ రవికి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం వృద్ధులకు అల్పాహారం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ యువ నాయ కుడు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి మాట్లాడుతూ బీటెక్ రవి ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆయన ఆధ్వర్యంలో పులివెందుల నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, ముఖ్యంగా రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పనలో గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా బీటెక్ రవి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి, నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కంతూరి వెంకటేష్, కమటం హరికుమార్ రెడ్డి, అశోక్, ఆకుల సురేష్, గంగాధర్, వృషభాచలేశ్వర దేవస్థానం సభ్యులు రామాంజ నేయులు, చాకు, బాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**పులివెందులలో...** పులివెందుల నియోజకవర్గ మార్కెట్ యార్డ్



చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో మన ప్రియతమ నేత, పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి జన్మదిన వేడుకలు పులివెందుల మార్కెట్ యార్డ్‌లో కన్నుల పండుగల జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మార్కెట్ యార్డ్ పాలకవర్గం, కూటమి నాయకులతో కలిసి అమర్నాథ్ యాదవ్, రవికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యకర్తల జయజయధ్వానాల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో రవి నాయకత్వానికి తోడుగా, మార్కెట్ యార్డ్ యంత్రాంగం మరియు కూటమి కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఈ సందర్భంగా వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

**సింహాద్రిపురంలో...**



పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి జన్మదిన వేడుకలు మంగళవారం సింహాద్రిపురంలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తల మధ్య బీటెక్ రవి కేక్ కట్ చేశారు.లి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై చూపిస్తున్న ఈ ప్రేమాభిమానాలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి, సింహాద్రిపురం సింగిల్ విండో సోసెటి అధ్యక్షుడు పీజీ.గోపాల్ రెడ్డి,సుదర్శన రెడ్డి, మాధవ్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, మహమ్మద్ రఫీ(చర్మలరఫీ), జాకీరు తుల్లా, బాష,స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో..**




పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బిటెక్ రవి జన్మదిన వేడుకలను మంగళవారం సింహాద్రిపురం మండల కేంద్రంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక బస్ స్టాండ్ సెంటర్ వద్ద పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు భారీ కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ బిటెక్ రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిరంతరం ప్రజా సేవలో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం సింగిల్ విండో సొసైటీ అధ్యక్షుడు రాజా గోపాల్ రెడ్డి, ప్రముఖ నాయకులు సుదర్శన రెడ్డి, జాకీర్, తుల్లా, మొహమ్మద్ రఫీ, భాష మరియు కూటమికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. బాణసంచా కాల్చి, నినాదాలు చేస్తూ బస్ స్టాండ్ సెంటర్ వద్ద పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.

**పులివెందుల మైత్రీ లేఔట్‌లో...**



పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బీటెక్ రవి జన్మదిన వేడుకలను మంగళవారం పులివెందుల మునిసిపల్



పరిధిలో కూటమి నాయకులు, కార్యకర్తలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పులివెందులలోని స్థానిక రంగానాథ స్వామి దేవా లయం సమీపంలో కడప పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనమైన వేడుకలతో పాటు విందు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు భారీ కేక్ కట్ చేసి, బిటెక్ రవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిరంతరం ప్రజా సేవలో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని, భవి ష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షింస్తూ మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల మండల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి తూగుట్ల మధుసూదన్ రెడ్డి నల్లవారి భాస్కర్ రెడ్డి ,తొండూరు మల్లికార్జున రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. బాణ సంచా కాల్చి, నినాదాలతో ప్రాంగణం అంతా హోరెత్తించారు.

**నాగమల్లేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు**

పులివెందుల పట్టణంలోని కడప రోడ్డు సమీపంలో ఉన్న నాగ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి జన్మదిన పురస్కరించుకొని అంబకపల్లి మునయ్య, బ్రహ్మయ్య, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి, రవి పేరు మీద అర్చనలు చేయించారు. ఈ సందర్భంగా మున య్య మాట్లాడుతూ బీటెక్ రవి ఇలాంటి పుట్టినరోజులు మరి ఎన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యా లతో ఉండాలని ఆ దేవుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడి పల్లె టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో గలమెత్తిన

# కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

**పులివెందుల - సూర్య వాస్తవం :**

కడపలో స్టీల్ ప్లాంటు ఏర్పాటు చేయాలి:

-- ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం--2004 ప్రకారం ఇచ్చిన హామీలో భాగంగా కడపలో స్టీల్ ఏర్పాటు చేయాలి.

-- ఈ అంశాన్ని అనేక సార్లు ఈ సభ దృష్టికి, తద్వార ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాం.

-- మరోసారి కేంద్రం కడపలో విభజన చట్టం ప్రకారం స్టీల్ ప్లాంటు నిర్మాణం చేపట్టి ప్రభుత్వం తానిచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. 2.కడప--బెంగుళూరు రైల్వే లైన్ త్వరితగతిన పూర్తి చేయాలి:

-- కడప--బెంగుళూరు రైల్వే లైనును 2010లో రూ.2700 కోట్లతో మంజూరు చేశారు.

-- కానీ ఇప్పటి వరకూ కేవలం 10 ృశాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి.

-- ప్రభుత్వం ఈ రైల్వే లైనును పూర్తి చేయడానికి కావాల్సిన నిధులన్నీ విడుదల చేసి త్వరితగతిన పూర్తి చేయాలి.

-- ఈ రైల్వే లైను మంజూరు చేసే సమయంలో రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వ వాటాలు 50:50 గా ఉన్నాయి.

-- కానీ రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులు ఖర్చు చేసే పరిస్థితి లేదు. అందుకే 100 శాతం నిధులు కేంద్రమే భరించాలని గతంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం.

**3. రాయలసీమ లిఫ్ట్:**

-- శ్రీశైలం రిజర్వాయర్ వద్ద నిర్మిస్తున్న రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పర్యావరణ అనుమతులను మళ్లీ ఓ సారి పునఃపరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

-- 2025 మార్చిలో ఇప్పుడున్న ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పర్యావరణ అనుమతులను ఈసీ తిరస్కరించింది.



**4. పోలవరం:**

-- రాష్ట్ర బడ్జెట్‌లో పోలవరం జాతీయ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపు చాలా తక్కువగా ఉంది.

-- పోలవరం ప్రాజెక్టు 194 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో, 45.72 మీటర్ల ఎత్తులో రూ.55వేల కోట్లతో జాతీయ ప్రాజెక్టుగా చేపట్టారనేది మనందరికీ తెలుసు

-- జాతీయ ప్రాజెక్టుగా ఈ పథకానికి వంద శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే సమకూర్చాల్సి ఉంది.

-- ఈ 2026--27 బడ్జెట్‌లో కేవలం రూ. 3320 కోట్లు మాత్రమే కేటాయించారు.

-- బడ్జెట్ సమర్పించే సందర్భంలో పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనాలు రూ. 30,436 కోట్లుగా చూపించారు.

-- అంతేకాకుండా దాని ఎత్తును కూడా 41.15 మీటర్లకు కుదించినట్లు స్పష్టమవుతోంది.

-- దీంతో కేంద్రం ఇంకా చెల్లించాల్సింది రూ.12,157 కోట్లుగా పేర్కొన్నారు.

-- కానీ 41.15 మీటర్లలో కేవలం 75 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ ఉంచుకోగలం.

-- ఇలా చేస్తే ప్రాజెక్టు నిర్మాణ లక్ష్యం నెరవేరకుండా పోతుంది.

-- మేం వైఎస్సార్సీపీ తరఫున ఈ ప్రాజెక్టును 194 టీఎంసీల సామర్థ్యంతో 45.72 మీటర్ల ఎత్తులో గతంలో మంజూరు చేసిన రూ.55వేల కోట్లతో నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం.

-- మంజూరు చేసిన రూ.55వేల కోట్లలో ఏ మాత్రం తగ్గించిన రాష్ట్రంలోని కోట్లాది మంది రైతుల జీవితాలపై ప్రభావితం చూపుతుంది.

**5. అప్పుల కుప్పగా రాష్ట్రం:**

-- రాష్ట్రంలోని అప్పుల విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

-- గత వైఎస్ జగన్ గారి ప్రభుత్వంలో అంటే 2019--24లో అన్ని అప్పులు కలిపి రూ. 3.32 లక్షల కోట్లు మాత్రమే ఉన్నాయి.

-- కానీ ఇప్పుడున్న ప్రభుత్వం కేవలం 20 నెలల్లోనే రూ. 3.20 లక్షల కోట్లు అప్పులు తీసుకొచ్చింది.

-- వాస్తవానికి అన్ని అప్పులు కలిసి రాష్ట్ర జీడీపీలో 3.5 శాతాన్ని మించకూడదు.

-- కానీ 2014--19 మధ్యలో తమ పరిమితి దాటి అప్పటి ప్రభుత్వం రూ.17వేల కోట్లు అదనంగా అప్పు తెచ్చింది. ఇది తర్వాత వచ్చిన ప్రభుత్వాలు రుణ పరిమితిని తగ్గించేలా మారింది.

-- ఇప్పుడున్న ప్రభుత్వం పరిమితిలు దాటి చేస్తున్న అప్పులు ఇలానే కొనసాగితే రానున్న ప్రభుత్వం కనీసం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి వస్తుంది.

-- అంతేకాకుండా ఇప్పటి ప్రభుత్వం ఆఫ్ బడ్జెట్ అప్పులు కూడా తీసుకొస్తోంది. మే 2025లో ఏపీఎండీసీ ద్వారా రూ.9వేల కోట్ల అప్పులు తీసుకొచ్చింది.

-- ఏపీఎండీసీ ద్వారా తెచ్చిన ఈ అప్పులో ఎవరైతే అప్పు ఇచ్చిన వ్యక్తి రాష్ట్ర సంచయిత నిధి నుంచి నేరుగా తన డబ్బు డ్రా చేసుకునేలా ఈ రాష్ట్ర ప్రభుత్వం అనుమతిని ఇవ్వడం దారుణం. ఇది రాజ్యాంగ విరుద్ధం.

-- 2025 డిసెంబర్లో రూ. 5,750 కోట్లు ఏపీఎస్బీసీఎల్ బాండ్స్ ద్వారా అప్పు తెచ్చారు.

-- ఇదే విధంగా 2022--23 మధ్యలో ఏపీఎస్బీసీఎల్ ద్వారా మేం అప్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తే అప్పుడు కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం తెలపడంతో పాటు కేంద్ర ఆర్థిక శాఖ ఓ సర్క్యులర్‌ని కూడా విడుదల చేసింది.

-- కానీ ఇప్పుడు అదే విధంగా అప్పు తీసుకువస్తున్నారు. ఇలా అప్పులు చేసుకుంటూ పోతే రానున్న రోజుల్లో బడ్జెట్ మొత్తం అప్పులు చెల్లించడానికే సరిపోతుంది. ఆ తర్వాత ఉద్యోగుల జీతాలు, పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడం కష్టసాధ్యంగా మారుతుంది. ఈ అంశంపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వివరణ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను

**6. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వద్దు:**

-- ఈ 20 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ. 3.20 లక్షల కోట్ల అప్పులు తెచ్చినా వైఎస్ జగన్ చేపట్టిన 17 మెడికల్ కాలేజీల్లో మిగిలిన 10 మెడికల్‌కాలేజీలకు రూ.5వేల కోట్లు మాత్రం వెచ్చించలేకపోతోంది.

-- అంతేకాదు...ఆ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు టెండర్లు కూడా పిలిచారు.

-- ప్రైవేటీకరణ పేదలపై నేరుగా ప్రభావం చూపడంతో పాటు ఆ ఆస్పత్రుల్లో ఖర్చుతో కూడుకున్న వైద్యాన్ని పొందలేని పరిస్థితి ఎదురవుతోంది.

**7. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వద్దు:**

-- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలిపివేయాలి..అదే విధంగా ఆ స్టీల్ ప్లాంటుకు ఇవ్వాల్సిన బకాయిలు కూడా విడుదల చేయాలని కోరుతున్నాం. ఈ బడ్జెట్‌లో వీబీజీరామ్ స్కీం (ఉపాధి హామీ) కింద రూ.96 వేల కోట్లు కేటాయించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేని కారణంగా ఈశాన్య రాష్ట్రాలకు కేటాయిస్తున్నట్లుగా ఆంధ్రప్రదేశ్‌కి కూడా ఈ నిధులు కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం ఖర్చు చేసే విధంగా కేటాయించాలని కోరుతున్నాం.

## డిస్కవర్ అనిల్ జిల్లా వైభవాన్ని
# చాటిచెప్పే ప్రయత్నం ప్రశంసనీయం...

**- అనంతపురం చారిత్రక కట్టడాల క్యాలెండర్ ఆవిష్కరణ**
**- నేటి తరానికి చరిత్రరాత్మక కట్టడాలను పరిచయం చేసిన డిస్కవర్ అనంతపురం అనిల్**




**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపదను కళ్లకు కట్టేలా రూపొందించిన ప్రత్యేక క్యాలెండర్‌ను కలెక్టర్ ఆనంద్ ఆవిష్కరించారు. 13వ శతాబ్దపు కోనేరు, గుత్తి కోట, క్లాక్ టవర్ వంటి 12 ముఖ్యమైన చారిత్రక చిహ్నాల చిత్రాలతో, నేటి తరానికి జిల్లా ఘనతను తెలియజేసేలా డిస్కవర్ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో ఈ క్యాలెండర్‌ను రూపొందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ.. 13వ శతాబ్దపు కోనేరు, క్లాక్ టవర్, గుత్తి కోట, బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం వంటి ముఖ్యమైన కట్టడాలను నేటి తరానికి పరిచయం చేసేలా దీనిని తీర్చిదిద్దిన డిస్కవర్ అనిల్ జిల్లా వైభవాన్ని చాటిచెప్పే ఈ ప్రయత్నం ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు.

# రంజాన్ మాసమంతా ముస్లిం ఉద్యోగస్తులు గంట ముందే ఇంటికి

**- ముత్తువళి, బి కే రహీం, అబ్దుల్ ఖాదర్**





**పామిడి - సూర్య వాస్తవం:** రంజాన్ ఈనెల 18 నుంచి మార్చి 19వ తేదీ వరకు ఉపవాసాలు (రోజా) దినముల సందర్భంగా ముస్లిం ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, ఇతర కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగస్తులు గంట ముందు తమ విధులను ముగించుకొని ఇంటికి వెల్లవచ్చు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు మంజూరు చేసినట్టు జాబియా మసీద్ ముత్తవలి బికే రహీం, సొరకాయలపేట ముత్తువళి అబ్దుల్ ఖాదర్ సాహెబ్ మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజల మనోభావాలను అర్థం చేసుకున్న మహోన్నత పాలనాధక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే చెల్లునని, ఆయనకు ప్రత్యేక వందనాలు తెలుపుతున్నామన్నారు.

# ట్రాఫిక్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా రూ. 20.65 లక్షల విలువజేసే చెక్కు అందజేత**



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** జిల్లాలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అనంతపురం ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ సతీష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా రూ. 20.65 లక్షల విలువ చేసే చెక్కు అందజేశారు. గ్రూపు పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సురెన్స్ కింద సతీష్ భార్య మంజుకు రూ. 20.65 లక్షల చెక్కును ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ట్రాఫిక్ సి.ఐ వెంకటేష్ నాయక్ , జిల్లా పోలీసు కార్యాలయం బి సూపరింటెండెంట్ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలు
# బ్రహ్మాండంగా నిర్వహిస్తాం

**- మహాశివ రాత్రి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



**కదిరి - సూర్య వాస్తవం:** సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం నంబుల పూలకుంట మండలం తిమ్మమ్మ మర్రిమానులో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలను భక్తుల మనోభావాలు కనుగుణంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఈ నెల 14, 15, 16వ తేదీలలో జరగనున్న తిమ్మమాంబ ఉత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మంగళవారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. తిమ్మమాంబ మహోత్సవాలను ఎన్నడు లేని విధంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈశా ఫౌండేషన్ సద్గురు వారి అధ్వర్యంలో భక్తి సంస్కృతిక కార్యక్రమాలు 14,15,16, తేదీలలో 3 రోజులు పాటు ఉత్సవాలను కనివిని ఎరుగని రీతిలో నిర్వహిస్థామన్నారు. తిమ్మమ్మ మర్రి మాను క్షేత్రాన్ని పెద్ద స్థాయిలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది ఇక్కడకి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పై ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి ఎటువంటి లోపాలు లేకుండా దిగ్విజయంగా ఉత్సవాలను విజయవంతంగా చేయాలని, అదేవిధంగా భద్రతాపరంగా ఎటువంటి లోపాలు లేకుండా భక్తులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. తిమ్మమాంబ ఉత్సవాలలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తిమ్మమ్మ మర్రిమాను మహా శివరాత్రి ఉత్సవాలకు ఇదే నా ఆహ్వానంగా భావించి ప్రతి ఒక్కరూ పాల్గొని శివానుగ్రహం పొందాలని కందికుంట వెంకటప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శివ నారా యణస్వామి, తహశీల్దార్ దేవేంద్ర నాయక్, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, టిడిపి నాయకులు కృష్ణమోహన్ నాయుడు, డైమండ్ ఇర్ఫాన్, చంద్రశేఖర్ నాయుడు, దండే రవి, వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# దేవుని వెల్లంపల్లిని సందర్శించిన డిఎస్పి

**- మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష**



**డక్కిలి- సూర్య వాస్తవం :** మండలంలోని దేవుడు వెల్లంపల్లిలో కొలువై ఉన్న స్తంభాలగిరి ఈశ్వరయ్య స్వామి ఆలయాన్ని మంగళవారం శ్రీకాళహస్తి డివిజన్ డిఎస్పి చెంచుబాబు సంద ర్శించారు. ఈ సందర్భంగా మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు భద్రతపై స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి వారికి డిఎస్పి కొన్ని సూచనలు ఇచ్చారు. అనంతరం శివపార్వతులను దర్శించుకుని, ఆలయ ప్రాసస్త్యాన్ని




అడగి తెలు సుకున్నారు. టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి, మాధవి పాలెం సింగిల్ విండో అధ్యక్షులు ఏలేశ్వరం రామచంద్ర నాయుడు ఆధ్వర్యంలో డి.ఎస్.పి చెంచు బాబు, వెంకటగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, డక్కిలి తహిసిల్దార్ శ్రీనివాసులు, సబ్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ లను ఆలయమర్యాదలతో కండువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పచ్చ శ్రీనివాసురావు గ్రామ పెద్దలు వేముల దసరా నాయుడు, వేముల జల్లుల ఈశ్వరయ్య నాయుడు, ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌ను జయప్రదం చేయడానికి
# అన్ని శాఖల సమన్వయం అవసరం

**- జిల్లా జడ్జి ఈ. భీమారావు**



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా జడ్జి కోర్టు హాల్‌లో వచ్చే నెలలో నిర్వహించ తలపెట్టిన జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయడానికి అవసరమైన సహాయ-సహకారాలు, సమ న్వయం, ప్రణా ళికలపై జిల్లా జడ్జి నేతృత్వంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అనంతపురం, పుట్టపర్తి జిల్లాల ఎస్పీలు పి.జగదీష్, సతీష్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి అనంతపురం, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌తో పాటు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి ఈ. భీమారావు మాట్లాడుతూ...జాతీయ లోక్‌అదాలత్ ద్వారా ప్రజలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యమని, అందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని అన్నారు. ఉభయ జిల్లాల ఎస్పీలు తమ తమ శాఖల పరిధిలో ఉన్న సమస్యలను వివరించగా, వాటి పరిష్కారాలపై జిల్లా జడ్జి తగిన సూచనలు అందజేశారు. అలాగే న్యాయశాఖ అధికారులకు కూడా అవసరమైన దిశానిర్దేశం చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ...ప్రభుత్వం పార్టీగా ఉన్న కేసుల్లో పరిష్కారాలకు ప్రాధాన్యత ఇచ్చి, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించిన పరిష్కారయోగ్యమైన కేసులను గుర్తించి, వాటిని లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను జిల్లా జడ్జి ఆదేశించారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి సి. సత్యవాణి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అనంతపురం కార్యదర్శి ఎన్. రాజశేఖర్ పాల్గొని, సమా వేశానికి హాజరైన అన్ని శాఖల అధికారుల మధ్య సమన్వయం సాధిస్తూ వారి సహకారం కోరారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు రాబోయే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని, తమ వివాదాలను సులభంగా, వేగంగా పరిష్కరించుకొని లాభపడాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )